




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 190 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


చాకలి ఐలమ్మకు సిఎం ఘన నివాళి



## అధికారుల తప్పిదానికి
# సాక్ష్యం కాళేశ్వరం

-నాణ్యత విషయంలో రాజీపడరాదు
-700 మంది ఎఇఇలకు నియామక పత్రాలు
-ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
-గత ప్రభుత్వ నిర్వాకంపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్,సెప్టెంబర్26(అక్షరం న్యూస్):**
అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు.





## కులగణనపై ఎవరికీ
# అనుమానాలు వద్దు

కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుంది
చాకలి ఐలమ్మ జయంతి సభలో మంత్రి పొన్నం



**హైదరాబాద్,సెప్టెంబర్26(అక్షరం న్యూస్):**
కులగణనపై ఎలాంటి అనుమానాలు వద్దని, కాంగ్రెస్ పార్టీ ఎవరికీ అన్యాయం చేయదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని, బీసీ కమిషన్ గడువు ముగిసిన వారం రోజుల్లోపే కొత్త కమిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కులగణన పూర్తి చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డగా తాను బీసీలకు అన్యాయం జరగనివ్వనని అన్నారు. కొందరు కోఠీ మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలన శవాల మీద పేలాలు ఏరుకున్నట్టుగా జరిగిందన్నారు. పదేండ్ల పాలన మేడి పండు చందంగా ఉందన్నారు. ఐలమ్మ పోరాట స్పూర్తితోనే అందరూ ముందుకు సాగాలని, బంగారు తెలంగాణ సాధన

## కాంగ్రెస్ తుఫాన్‌లో బిజెపి
# కొట్టుకుపోవడం ఖాయం

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్



**ఛండీగఢ్,సెప్టెంబర్26:**
దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రధాని మోదీ పక్కా ప్రణాళిక ప్రకారం ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. దేశంలో ఉద్యోగాల కొరతకు మోదీ కారణం కాదా? అని ప్రశ్నించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చండీగఢ్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ ప్రజలను విభజించి పాలిస్తున్నారనీ, ఒకరిని చూసి మరొకరు అసహ్యించుకునేలా తయారు చేశారని మండిపడ్డారు.
హరియాణాలో భాజపా కుప్పకూలడం ఖాయమని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తుపాను రాబోతోంది. అందులో భాజపా కొట్టుకుపోవడం పక్కా. రాష్ట్రాన్ని ఆ పార్టీ సర్వనాశనం చేసింది. అందుకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఉంటున్న హరియాణా

## బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు
# లీగల్ నోటీసులు

అమృత్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై..



**హైదరాబాద్,సెప్టెంబర్26(అక్షరం న్యూస్):**
అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయనకు లీగల్ నోటీసులు అందాయి. తెలంగాణ ప్రభుత్వం శోధ కంపెనీకి ఇచ్చిన అమృత్ పథకం టెండర్లలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సుజన్ రెడ్డి ఈ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీకి నోటీసులు అందించారు. తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సృజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా గత కొంత కాలంగా.. తెలంగాణ ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ వెంటనే విచారణ చేపట్టి.. నిజాలను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధీనంలో ఉన్న పురపాలక శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ టెండర్ల విషయంలో భారీగా అక్రమాలకు

## 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్
# హెల్త్‌కార్డులు

సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



# తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 అమలు

## సభలు, సమావేశాలు, ర్యాలీలపై నిషేధం

**తిరుపతి,సెప్టెంబర్26:**
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 యాక్ట్ అమలు చేస్తున్నామని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ నుంచి అక్టోబర్ 24వ తేదీ వరకు నెల రోజులు తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 అమలులో ఉంటుందన్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే



# అవినీతి, అక్రమాలకు కేరాఫ్ బిఆర్ఎస్



పార్టీలను విలీనం చేసుకున్న ఘనత వారిదే
ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించడం విడ్డూరం
ఉప ఎన్నికలు రావు..వచ్చినా మేం సిద్ధం
మాజీమంత్రి కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు

## పరుగులు పెడుతున్న
# బంగారం ధరలు

రూ.78 వేల మార్కును చేరుకున్న రేటు



## 21 మంది విద్యార్థులపై
# లైంగిక దాడి

హాస్టల్ వార్డెన్‌కు మరణ శిక్ష విధింపు



## అధికారుల తప్పిదానికి

# సాక్ష్యం కాళేశ్వరం

ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్‌ఎస్‌పై ÷ర్ అయ్యారు. బీఆర్‌ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

# 21 మంది విద్యార్థులపై లైంగిక దాడి

గువాహటి,సెప్టెంబర్26: అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్నాళ్లక్రితం వెలుగు చూసిన అత్యాచార కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. దాదాపు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణ శిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల వ్యవహారం 2022లో వెలుగు చూసింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఓ తండ్రి ఫిర్యాదు చేశారు. మరికొందరు బాధితులు కూడా ఇటువంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014-22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై అతడు లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. బాధితుల్లో ఆరుగురు బాలురు (ఆరేళ్ల నుంచి 14ఏళ్ల వయసున్న) కూడా ఉన్నట్లు తేలింది. ఈ కేసుకు సంబంధించి గతేడాది జులైలో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కీలక విషయాలు వెల్లడయ్యాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు. ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరింపులకు పాల్పడేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధితులు ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారని తేలింది. వార్డెన్ ఆగడాల గురించి ఓ మహిళా టీచర్‌కు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ.. పై అధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడైంది. విచారణ జరిపిన పోక్సో న్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా.. మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది.

# అవినీతి, అక్రమాలకు కేరాఫ్ బీఆర్‌ఎస్

జనగామ,సెప్టెంబర్26: తెలంగాణలో అవినీతి, అక్రమాలకు మారుపేరు బీఆర్‌ఎస్ అంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా విమర్శించారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే జిల్లాను ఆరు ముక్కలు చేశారని చెప్పారు. జిల్లాను ముక్కలు చేయొద్దని అన్నందుకే రెండోసారి తనకు మంత్రి పదవి ఇవ్వలేదని ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్‌లోగురువారం మాజీమంత్రి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థను బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కాలరాసిందన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని విమర్శించారు. గతంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన బీఆర్‌ఎస్ నేతలే ఇప్పుడు కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. శాసనసభా పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్‌ఎస్ పార్టీది అన్నారు. తెలంగాణ ఉపఎన్నికలు రావని.. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందని వెల్లడించారు. కోర్టులు, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందని వెల్లడించారు. ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్‌ఎస్ అని అన్నారు. ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్‌ఎస్‌దని వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో ఉప ఎన్నిక రావని... వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే... బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని.. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని కడియం శ్రీహరి విమర్శలు గుప్పించారు. కాగా... రాష్ట్రంలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదేపదే చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కీలక అసెంబ్లీ స్థానం స్టేషన్‌ఘనపూర్‌కు త్వరలో ఉపఎన్నిక వస్తుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికల్లో తాటికొండ రాజయ్య విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ విజయం సాధించింది. బీఆర్‌ఎస్ నుంచి కడియం శ్రీహరి పోటీచేసి విజయం సాధించారు. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల సమయానికి కడియం పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కడియం శ్రీహరికి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కడియంతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కడియం వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఐటీడీఏ ప్రాంత ఆలయం వద్ద యదేచ్చగా బెల్ట్ షాపు

### భక్తులు ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ : పట్టణంలోని స్థానిక ఐటీడీఏ ప్రాంతంలో గల శ్రీ జయ దుర్గా సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం ఎదురు గా వైఎస్సార్ నగర్ ఉన్నది శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి ఆలయానికి కొద్ది దూరంలో కనకదుర్గ వైన్ షాపు ఉన్న సంగతి అందరికీ తెలిసినదే ఆ దారిలో దాదాపుగా 20 నుంచి 30 బెల్ట్ షాపులు ప్రతినిత్యం కరకరలాడుతూ ఉంటాయి. ఈ విషయం భద్రాచల ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ కి ప్రజలకి అందరికీ తెలిసినదే అయితే ఆలయానికి ఇవి 20 30 అడుగుల దూరంలో ఉన్నవి కానీ ఈ మధ్యకాలంలో వైయస్సార్ నగర్ మొదటి లైన్ కి ఆనుకొని నాలుగు రూములతో ఒక కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది. ఆ కాంప్లెక్స్ లో రెండు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు అయితే ఇది గుడికి ఎదురుంగా ఉండటం అదేవిధంగా దాని వెనుక విద్యాలయం ఉండడం కూడా గమనించవచ్చు ఈ విద్యాలయంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అనేక మంది విద్యార్థులు చదువుతూ మరి చక్కటి భవిష్యత్తును పొందుతూ ఉన్నారు. ఇటువంటి సందర్భంలో ఈ బెల్ట్ షాప్ ల కు వచ్చినవారు తాగి సిగరెట్లు తాగుతూ మరి ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుకుంటూ ఉంటున్నారు ఈ సందర్భంలో వెనక ఉన్న విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుంది మరి పిల్లల భవిష్యత్తు ఏమిటి అన్న ప్రశ్నార్థకం ఇక్కడ ప్రారంభమవుతుంది అదేవిధంగా ఆలయంలో స్వామివారి అమ్మవారి కళ్యాణం కానీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కానీ భక్తులు కూర్చుని స్వామివారికి ధ్యానం చేసుకునే సందర్భంలో ఎదురుంగా ఈ బెల్ షాప్ ఉండటంతో భక్తులు కూర్చుని స్వామివారి ధ్యానంలో చేసుకుంటూ ఉండగా ఎదురుగా బార్ షాప్ నుంచి మందు తాగుతూ సిగరెట్లు తాగుతూ మరి విచ్చలవిడిగా మాట్లాడుకుంటూ అక్కడ భక్తులకు కనబడుతున్నారు ఇది భక్తులు చూసి వాపోతున్నారు దీని మీద ఎక్సేంజ్ సిఏ కి కంప్లైంట్ చేయగా ఆమె నేను సిండికేట్ వారికి చెప్పి మందు ఇవ్వద్దని చెబుతాను అని చెప్పడం అదేవిధంగా సరైన సమాధానం చెప్పకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది కానీ ఇటీవల భద్రాచల



పంచాయతీ ఈవో శ్రీనివాస్ గారు ఆలయానికి సమీపంలో చాపలు గాని ఎటువంటి మాంసాహార పదార్థాలు అమ్మిన కఠినంగా వారిపై చర్యలు తీసుకుంటూ ఆలయం దగ్గరలో ఇదేమి పని అంటూ వారి మీద కోపగించుకుంటూ వారిని అక్కడి నుంచి పంపి వేస్తున్నారు మరి ఒక పంచాయతీ ఈవో కి ఉన్న బాధ్యత ఎక్సైజ్ ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్కు ఎందుకు లేదు అని కూడా ఒక ప్రశ్న అయితే ఈమె వేరే మతానికి చెందిన వారు కావడంతో హిందూ దేవాలయాల పట్ల ఆమెకు చిన్న చూపు ఉందని కూడా భక్తులు భావిస్తూ ఉన్నారు. అదే వారి ఆలయాల వద్ద ఇలాంటి జరిగితే ఊరుకుంటారా అని కూడా ప్రశ్నిస్తున్నారు ఇది ఏమాత్రం సమంజసం కాదని భక్తులు భావిస్తున్నారు అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు ఏమిటి అని ప్రశ్నార్థకంలో ఉన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ : స్వచ్చతా హీ సేవ లో భాగంగా గురువారం ఐటీసీ వావ్ సంస్థ (ఈశ్రీ - ఫౌండేషన్) ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్నీ ఆరోగ్యంగా రక్షించుకోవాలన్నా, మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్న, ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే వరకు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలని, పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలని భద్రాచలం పట్టణ ప్రజలకు డా. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.మనం మన పర్యావరణాన్ని రక్షించుకుంటే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందని, పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు నరికివేయడం మొక్కలు నాటకపోవడం, ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పెరుగుతుందని, మొక్కలు నాటితేనే మన నుంచి రోగాలను దూరం చేసుకువచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐటీసీ వావ్ సంస్థ కో- ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామ పంచాయతీ సూపర్వైజర్లు సంధ్య, జగదీష్, నిఖిలేష్, ఎం.మనోహర్, రమేష్ నాగేంద్ర, బీమపాక మనోహర్ సిఆర్పీ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా తరహాలో ఆక్రమిత దుకాణాలను తొలగిస్తున్న పంచాయతీ అధికారులు

%భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, గత 60 సంవత్సరాలుగా దుఖాణాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న సముదాయాన్ని జె.సి.బి ల సహాయంతో తొలగించే ప్రక్రియ చేపట్టిన అధికారులు%ొ%.?భద్రాచలం పట్టణంలోని ఆర్టిస్ట్ సందులో ఉన్న ప్రభుత్వ స్థలంలో అధికారులు పోలీసు భవనాన్ని నిర్మించ తలపెట్టిన నేపథ్యంలో ఈరోజు తొలగింపు చర్యలు చేపట్టినట్లు సమాచార%శీ%..ఇప్పటికే సుమారు 10 దుఖానాలను తొలగించడంతో గత కొన్ని ఏండ్లగా ఇక్కడే వ్యాపారాలు చేస్తున్నవారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...ఇదే తరహాలో బాడా బాబులు అక్రమించి భవనాలు నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టారని, వారిని కూడా తొలగించాలని భాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఐతే అక్రమణలను తొలగించమని ముందుస్తుగానే సమాచారము అందించమంటున్న పంచాయతీ అధికారులు.



## కులగణనపై ఎవరికీ

# అనుమానాలు వద్దు

దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కానీ నిధులు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మన చరిత్ర బయటికి వచ్చిందని అన్నారు. తాను ఒక సారి ఐలమ్మను చూసినట్టు చెప్పారు. మహిళా వర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడమంటే మన ఆత్మగౌరవాన్ని గుర్తించడమని అన్నారు. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ.. బీసీ కమిషన్ తరపున సమగ్రంగా కులాల సమాచారం సేకరించబోతున్నామని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐలమ్మ మనుమరాలు శ్వేత మాట్లాడుతూ.. వీరనారి ఐలమ్మది పోరాటాల చరిత్ర అన్నారు. దొరతనానికి ధిక్కార స్వరం వినిపించిన బడుగుల గొంతుక అని అభివర్ణించారు. గత ప్రభుత్వం తమను ఆహ్వానించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించిందని చెప్పారు. రజకులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ తుఫాన్‌లో బిజెపి

# కొట్టుకుపోవడం ఖాయం

వాసులను కలిశాను. డల్లాస్, టెక్సాస్‌లో ఒక్కో గదిలో 15 నుంచి 20 మంది ఉన్నారు. ఇక్కడికెలా వచ్చారని అడిగితే.. హరియాణాలో కనీసం ఉపాధి దొరకడం లేదు. ఎలాగైన బతుకుసాగించాలన్న ఉద్దేశంతో ప్రమాదకర స్థితిలో కజకిస్థాన్, తుర్కియే, దక్షిణ అమెరికా దేశాలు దాటి వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. కొందరు తమ వ్యవసాయ భూమిని విక్రయించి, ఆ డబ్బులతో అమెరికా వెళ్లినట్లు చెప్పారు. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉంటే యువతకు ఇలాంటి గతి పట్టేదా? ప్రజల తలరాతలు మారాంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ అన్నారు.

### 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

**హైదరాబాద్,సెప్టెంబర్26(అక్షర**

మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొ÷ల్ రూపొందించాలి. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొ÷ల్స్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉంది. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారు'అని తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు.

## బిఆర్‌ఎస్ నేత కెటిఆర్‌కు

# లీగల్ నోటీసులు

పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని బంధువులకు మోసపూరితంగా వందల కోట్ల కాంట్రాక్టులు దక్కేలా చేశారనేది ఆయన ప్రధాన ఆరోపణ. రేవంత్ కుటుంబానికి సంబంధించి అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టులు కేటాయించారని కేటీఆర్ అన్నారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8 వేల 888 కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేతలతో పాటు, బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఖండించారు. ఈ అంశంపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, సృజన్... రేవంత్ రెడ్డికి సొంత బావమరిది కాదని, తనకు అల్లుడని చెప్పారు. సృజన్‌కు రాజకీయాలతో సంబంధం లేదని వివరించారు.

## పరుగులు పెడుతున్న

# బంగారం ధరలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్26

: దేశీయంగా పసిడి ధర మళ్లీ పరుగుల పెడుతోంది. సామాన్యులకు అందనంతగా ధరలు ఆకాశాన్ఇన తాకుతున్నాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి (24 క్యారెట్లు) ధర గురువారం మరో రూ.400 పెరిగి రూ.78 వేల మార్కును చేరుకుంది. అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ నెలకొనడం, దేశీయంగానూ వర్తకుల నుంచి కొనుగోళ్లు కొనసాగుతుండడం పసిడి ధరలకు రెక్కలు రావడానికి కారణాలుగా మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. బుధవారం రూ.77,850 వద్ద ముగిసిన బంగారం ఇవాళ మరో రూ.400 పెరిగి తాజా గరిష్ఠమైన రూ.78,250 మార్కును దాటినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. మరోవైపు వెండికీ పసిడితో సమానంగా డిమాండ్ కొనసాగుతోంది. కిలో వెండి తాజాగా మరో వెయ్యి రూపాయలు పెరిగి రూ.94వేల మార్కు చేరుకోవడం గమనార్హం. అంతర్జాతీయ కమొడిటీ ఎక్స్ఛేంజీలో బంగారం ఔన్సు 2701 డాలర్లు పలుకుతోంది. ద్రవ్యోల్బణం కట్టడికి ఇన్నాళ్లూ వడ్డీ రేట్లు పెంచుకుంటూ వచ్చిన కేంద్ర బ్యాంకులు... ఇప్పుడు వృద్ధికి ఊతం ఇచ్చేందుకు వడ్డీ రేట్లను తగ్గించేందుకు ముందుకొస్తున్నాయి. దీనికి తోడు పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం కూడా పసిడికి డిమాండ్ ఏర్పడిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. డాలరు ధర క్షీణించడం కూడా మరో కారణమని తెలిపారు.

# తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 అమలు

చట్ట ప్రకారం పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా బహిరంగ సభలు లేదా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేయాలంటే లిఖిత పూర్వకంగా స్థానిక పోలీసు అధికారులకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. పోలీసులు ముందస్తు అనుమతి ఇస్తేనే కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని ఎస్పీ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సంస్థలు, సమూహాలు పోలీస్ వారి ఉత్తర్వులను పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. సెక్షన్ 30 అమలులో ఉన్న ప్రాంతంలోని నిర్దిష్ట ప్రదేశాల్లో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకుండా కట్టడి చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. ఎవరైనా బహిరంగ సభలు, ర్యాలీలకు అనుమతి కోరితే వాటిపై ఆంక్షలు విధించడంతో పాటు.. ఏయే ప్రాంతాల వరకు వాటిని పరిమితం చేయాలనే దానిపై రూట్ మ్యాప్ విడుదల చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. సభలు, సమావేశాలు, ర్యాలీల వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించిన సందర్భాల్లోనే సెక్షన్ 30ని పోలీసులు ప్రయోగిస్తారు.

## చాకలి ఐలమ్మకు సిఎం ఘన నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్26(అక్షరం న్యూస్):**

: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు రాష్ట్రం యావత్తూ ఘనంగా నివాళి అర్పించింది. పార్టీలకు అతీతంగా పలువురు ఆమెను స్మరించుకున్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆమె చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాటాన్ని స్మరించుకున్నారు.

# శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

## అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్...

**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్...**

శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక,ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ కొనియాడారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా,సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిలుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేతపట్టి,నైజాం సర్కార్‌తో పాటు,విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను, దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని అన్నారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన



ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా మన సమస్యలకు పరిష్కారం రాబట్టుకోవాలని అన్నారు. రజక సంఘ ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, మునిసిపల్ ఛైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జీనుగు మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, సిపిఐ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ అజయ్ సారథి, నిమ్మల శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్, మామిడాల సత్యనారాయణ, చాగంటి కిషన్,రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**కోఠి మహిళా యూనివర్సిటీకి వీరనారి ఐలమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం.**
**రజక సంఘం రాష్ట్ర నాయకులు దూదిగాని నాగరాజు**

కొడకండ్ల,సెప్టెంబర్26(అక్షరం న్యూస్):కొడకండ్ల మండలం హైస్కూల్ చౌరస్తా దగ్గర చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు దూదిగాని నాగరాజు,తాడూరి రాములు మాట్లాడుతూ కోఠిలో వున్న మహిళా యూనివర్సిటీకి ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం మరియు జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని,మహనీయులు మరియు ఉద్యమ కారులు పుట్టిన జిల్లాలు ములుగు సమ్మక్క సారక్క జిల్లాగా,భూపాలపల్లి జయశంకర్ జిల్లాగా,ఆసిఫాబాద్ కొమురం భీమ్ జిల్లాగా ఏవిధంగా అయితే పెట్టారో జనగామకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని అదేవిధంగా తరతరాలుగా రజకులు వివక్షకు లోనవుతు న్నారని,రజకుల దామాషా పరంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని,రజకులకు ఆర్థిక వనరులు చేకూరేలా చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,50 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి పింఛన్ కల్పించాలని కోరారు.అదేవిధంగా ప్రతీ మండలంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి రాజుల గురువయ్య,కొండ్రాతి ఉపేందర్, రెడ్డిరాజుల సోమరాములు, దూదిగాని



సోమేశ్,బోనగిరి రాకేష్,నర్మెట యాదగిరి,రాపాక ఎల్లమ్మ,తాడూరి ఉప్పలక్ష్మి, రెడ్డిరాజుల ఎల్లమ్మ,దూదిగాని ఉపేంద్ర,మహమూద తదితరులు పాల్గొన్నారు.

## బురదమయంగా జడ్పీ ఉన్నత పాఠశాల...

-అధ్వానంగా పాఠశాల ఆవరణ
-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
-పట్టించుకోని అధికారులు
-గిన్నారపు మురళీతారకరామారావు టీజెఎస్ రాష్ట్ర నాయకులు




**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్...**

ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాఠశాల ఆవరణలో వర్షపు నీరు చేరి బురదగా మారిపోయి విద్యార్థులు నడవడానికి కూడా విలులేని పరిస్థితి నెలకొటుందని, దింతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, మొరం తో చదును చేపించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీతారకరామారావు డిమాండ్ చేశారు. గార్ల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొత్తం వర్షం వస్తే బురదమయగా మారుతుందని,అధికారులు స్పందించి పాఠశాల ఆవరణ మొత్తం చదును చేసి పాఠశాల ఆవరణం బురదమయం కాకుండా చూడవలసిందిగా ప్రభుత్వ అధికారులను కోరారు.

## రోడ్డును బాగు చేయించండి సారూ...!



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**

వర్షాలతో పాడైపోయిన రోడ్ ను బాగు చేయించండి సారూ అంటూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి పరిధిలోని పొగాకులపల్లె రైతులు గురువారం తహసీల్దార్ విజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పొగాకులపల్లె నుండి రామకృష్ణకాలనీ కి వెళ్లే రోడ్ గుంతలతో ధ్వంసం అయింది. మందు బస్తాలు,వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను తీసుకెళ్లేందుకు, కూలీలను తరలించే వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందిగా ఉంటుందని రైతులు తహసీల్దార్ కు వివరించారు.గతంలో కూడా రోడ్ ఎన్నోసార్లు వర్షాల తాకిడికి చెడిపోయినప్పటికి రైతులే సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించుకున్నామని వినతిపత్రం లో పేర్కొన్నారు.వరికోతల తర్వాత కల్లాల నుండి ఐకేపి కేంద్రానికి దాన్యాన్ని తరలించేందుకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు.పొగాకులపల్లె రైతులు సుగుర్తి జగదీశ్వరాచారి, నాంపెల్లి అంజయ్య, బొంతల శ్రీనివాస్, మల్లయ్య, ముంజ రమేష్, అనిల్, గూల్ల సంతోష్, పండుగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదల మరియు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

**పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీహర్ష**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్**

చిన్నపిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ హర్ష అన్నారు జిల్లా కేంద్రంలోని అమర్ నగర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అంగన్వాడి 4వకేంద్రంలో గురువారం రోజున పిల్లలకు ఎస్ఎస్ఎఫ్పి సమ్ మమ్ ఆధ్వర్యంలో హైట్ వెయిట్ మరియు వారి ఆరోగ్యాన్ని డాక్టర్ శ్రీహర్ష సమక్షంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది పిల్లల ఆరోగ్యం పై ఏఎన్ఎం ఆశా వర్కర్లు జాగ్రత్తలు వహిస్తు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రేమలత అంగన్వాడీ టీచర్లు మెహరున్నిసా రేఖ శ్రీదేవి ఏఎన్ఎం సునీత ఆశ వర్కర్ రాజమణి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## స్థానికులకే మార్కెట్ పదవి ఇవ్వాలి

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల నరేష్ గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్:**



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మండల కేంద్రానికి చెందిన నాయకులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల నరేష్ గౌడ్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని మండల కేంద్రానికి చెందిన స్థానికులకే ఇవ్వాలని ఆయన కోరారు.అలాగే వ్యవసాయ మార్కెట్లో రైతులకు సంబంధించిన సమస్యలు గానీ అభివృద్ధి విషయాలు స్థానికులకే తెలిసి ఉంటుందన్నారు. స్థానికులు అందుబాటులో ఉంటారని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని స్థానికులకే ఇస్తే బాగుంటుందని ఎమ్మెల్యే విజయరమణారావు కి పత్రిక ద్వారా తెలియజేశారు.

## పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మించాలి...

**గార్ల సిహెచ్ సి లో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలి**
**విద్యుత్ సబ్ స్టేషన్ పునఃప్రారంభానికి కృషి చేసిన ఎమ్మెల్యే కోరం,సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ లకు కృతజ్ఞతలు**
**కందునూరి శ్రీనివాస్ సిపిఎం**
**గార్ల మండల కార్యదర్శి**



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్...**

సత్యనారాయణపురం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పునః ప్రారంభానికి కృషి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ లకు సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మించాలని కోరారు. గత పాలకుల హామీలు పాకాల ఏటి నీటి మూటలుగా మిగిలాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనైనా పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. గార్ల సిహెచ్ సి లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో నిరుపేద ప్రజలకు సకాలంలో వైద్యం అందడంలేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు లేకపోవడంతో దిక్కులేక స్తోమత లేకపోయినా ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తక్షణ చర్యల్లో భాగంగా గార్ల సిహెచ్ సి లో వైద్యులు, సిబ్బందిని నియమించాలని, ఇందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించి పై సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## 29న ఎన్టిపిసి లక్ష్మీనరసింహా గార్డెన్ లో మాల కుల బాంధవుల ఆత్మగౌరవ సదస్సు

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ లక్ష్మీ నరసింహ గార్డెన్ లో ఈనెల 29న మాల కుల బాంధవులు, ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సును నిర్వహించనున్నట్లు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్ తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాల ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్న ఈ సదస్సుకు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలకుల బాంధవులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఐకమత్యంతోనే అన్యాయాన్ని ప్రతిఘటించవచ్చని సూచించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల గత నాలుగు సంవత్సరాలుగా మాలల్లో ఐక్యత కోసం కృషి చేస్తూ వస్తుందని తెలిపారు. ఎస్సీ జన గణనను శాస్త్రీయంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీలు ఐక్యంగా ముందుకు సాగితేనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సూచించారు. ఈ దిశగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాగా, ఈనెల 29న జరగనున్న సదస్సుకు మాలలు అధిక సంఖ్యలో హాజరై ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం ఉందని మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు దేవి లక్ష్మీ నరసయ్య సూచించారు. ఈ విలేఖరుల సమావేశంలో మాల సంఘాల ప్రతినిధులు కాసర్ల వెంకటస్వామి, కోడి సంజీవరావు, ఎరుకల నాగరాజు, భీమ్ సేన్, కడమండ శ్రీహరి, ఐలవేణి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రముఖ నేతలు హాజరవుతున్నారని వారు తెలిపారు.




## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -26 అక్షరం న్యూస్**

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ప్రత్యేక్షంగా పర్యవేక్షించాలి**
**-పెద్దపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -26 అక్షరం న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్మంతునిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ముత్తారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. హన్మంతునిపేట పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివింది అర్థం చేసుకునేలా విద్యార్థుల గ్రహణ శక్తి మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్లను తొలగించాలని, విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. హన్మంతునిపేట అంగన్ వాడి కేంద్రంలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముత్తారం గ్రామం లోని అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు లక్ష్యాల నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిశీలించిన కలెక్టర్ మరో భవనం లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ లు జి. దశ రథం, పి.నాగరాజు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ నాయక్ కుటుంబన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

**మాదాపూర్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్ ప్రతినిధి**

మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సురేష్ నాయక్ కుటుంబన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సురేష్ నాయక్ నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరు ఎన్ని ప్రలోబాలు పెట్టిన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ కోసం కృషి చేసిన వ్యక్తి సురేష్ నాయక్ అని, అటువంటి వ్యక్తి ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. సురేష్ నాయక్ చనిపోయిన బాధతో వారి తల్లి కూడా పది రోజుల క్రితం మరణించడం తనను తీవ్ర దిగ్భ్రాంతి కు గురించేసిందని అయన అన్నారు. వారి కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయన తెలిపారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, జెరిపేటి జైపాల్, ఎర్రగు%శీ%డ్ల శ్రీనివాస్ యాదవ్, మహిపాల్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# 80 శాతం స్థానిక నిరుద్యోగులకే ఉపాధి ఉద్యోగం కల్పించాలని నిరులకర్మాగారం సీఈఓ కు కాంగ్రెస్ వినతి పత్రం

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ కార్పొరేటర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ సి.జి.ఎం.ఉదయ్ రాజ్ హంసన్ కి వినతి పత్రం సమర్పించారు. స్థానికేతరులను ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ నుండి తొలగించి వారి స్థానంలో స్థానిక యువతకు 80% ఉద్యోగాలు కల్పించాలని డిమాండు నోటీసు పత్రాన్ని అందజేశారు.అనంతరం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ గార్లు మాట్లాడుతూ,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే ఆశతో స్థానిక యువత మరియు ప్రజాప్రతినిధుల ఆందోళనల ఫలితంగా ఇంతకుముందు మూతపడిన ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆర్ ఎఫ్ సి ఎల్ పేరుతో పునఃప్రారంభించబడితే, స్థానిక కర్మాగారంలోని అన్ని చోట్లా స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పించి,ఈ ప్రాంత నిరుద్యోగ యువతను ఆగం చేశారని మరియు రామగుండంలో ఫ్యాక్టరీ పునఃప్రారంభ నిబంధనలకు తూట్లు పొడుస్తూ స్థానికేతరులకు యాజమాన్యం ఉద్యోగాలు కల్పించిందని అన్నారు.స్థానికుల నుండి భూములు తీసుకోవడమే కాక ఫ్యాక్టరీ నుండి వెలువడే కలుషితమైన నీరు, గాలి మరియు ఇతర ప్రమాదకరమైన వాయువులు పీలుస్తున్న స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం మొండి వైఖరిని ఎండగట్టారు.ఈ సందర్భంలో స్థానికేతరులందరినీ కర్మాగారం నుండి తొలగించి స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన తదుపరి చర్యలు అక్టోబర్ 1, లోపు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆ తర్వాతి రోజు నుండి స్థానిక నిరుద్యోగ యువతకు 80% ఉద్యోగాలు వచ్చేంత వరకు శాంతియుతంగా దశల వారిగా ఆందోళనలు చేపడతామని యాజమాన్యాన్ని హెచ్చరించామని అన్నారు..వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఒక కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి రాజిరెడ్డి పెద్దెల్లి ప్రకాష్ గట్ల రమేష్ తిప్పారపు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసి రామగుండంకు ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024లో ఎనర్జీ కన్జర్వేషన్ .. పవర్ ఎక్సలెన్స్‌లో అవార్డులు







**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ అవార్డుల్లో ఎన్టిపిసి రామగుండం కు ఎలర్జీ కన్జర్వేషన్ పవర్ ఎక్సెన్స్ అవార్డులు దక్కాయి.బుధవారం న్యూ ఢిల్లీలోని హయత్ రీజెన్సీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024లో ఎన్ టి పి సి రామగుండం అధికారులు ఈ అవార్డులు తీసుకున్నారు.. ఈ ప్లాంట్‌కు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ఇంధన సంరక్షణ – పరిశ్రమలు' అవార్డుతో సత్కరించారు, . కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం %డ% తెలంగాణ) శ్రీ కేదార్ రంజన్ పాండుకు ఈ గౌరవప్రదమైన గుర్తింపును అందించారు. పారిశ్రామిక రంగంలో ఇంధనాన్ని ఆదా చేయడంలో ప్లాంట్ యొక్క ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను దీంతో గుర్తించినట్టయింది.ఇంధన రంగంలో తన స్థాయిని మరింత పెంచుకుంటూ, రామగుండం 'ఎనర్జీ కంపెనీ అవార్డ్ – పవర్' విభాగంలో విజేతగా నిలిచింది. ఇది విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమలో దాని స్థిరమైన పనితీరు మరియు నాయకత్వానికి గుర్తింపుగా నిలిచింది. విశ్వసనీయమైన మరియు సమర్థవంతమైన శక్తిని అందించడంలో ప్లాంట్ యొక్క శ్రేష్ఠతను గుర్తించి, భారత ప్రభుత్వ మాజీ పవర్ సెక్రటరీ అనిల్ రజ్దాన్ ఈ అవార్డును అందించారు.అంతేకాకుండా, ఎన్‌టిపిసి రామగుండం 'ఎనర్జీ కంపెనీ అవార్డు – పునరుత్పాదక'ను పొందడం ద్వారా పునరుత్పాదక ఇంధన ల్యాండ్‌స్కేప్‌లో తన పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రదర్శించింది, సంప్రదాయ మరియు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.ఈ రెండు ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు రావడం పట్ల ఎన్టిపిసి అధికారులు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ...

**ఎస్. కె మదార్ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి...**



**మహబూబాబాద్ /బయ్యారం/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్...**

కొంగు నడుముకు చుట్టూ, కొడవలి చేతపట్టి, నైజాం సర్కారు తోపాటు విసునూరు దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా, సహాయ కార్యదర్శి ఎస్కె. మదార్,జిల్లా నాయకులు ఎస్కె. బాబన్న, ఎండీ షర్ఫుద్దీన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, కంబాలపల్లి గ్రామంలో సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 139 జయంతి కార్యక్రమాన్ని పార్టీ గ్రామ నాయకులు కాత్రాల వీరన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ జయంతి సభలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె. మదార్, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కె. బాబన్న, ఎండి షర్ఫుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ,తెలంగాణ రైతాంగ విప్లవోద్యమంలో చాకలి ఐలమ్మ పాత్ర వీరోచితమైనదని,విసునూరు దొర రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలపై జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ అగ్రభాగాన నిలిచిందని అన్నారు.1895 సెప్టెంబర్ 26న రాయపర్తి మండలం కిష్టాపురం లో జన్మించిన ఐలమ్మ ఆ ప్రాంతంలో జరిగిన భూస్వాములకు వ్యతిరేక ఉద్యమంలో చాలా కీలక పాత్ర పోషించిందని,చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని త్యాగాలను మనమందరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల వెంకన్న, కాత్రాల రవి, చెన్నబోయిన కొమరయ్య, నూకల యాకన్న, బిజ్జభద్రయ్య,సమ్మన్న,నీలకుర్తి వెంకన్న,లింగయ్య, కాటంరాజు, కట్ల సత్యం, ఎల్లయ్య,చంద్రయ్య,సత్యం, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను రీసైక్లింగ్ చేసే ప్రక్రియపై మెప్మా పిఆర్‌పిలతో సమావేశం

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్ఛతా హీ సేవా -2024 లో భాగంగా చెత్తను రీ సైకిలింగ్ చేసే ప్రక్రియపై మెప్మా ఆర్ పి లకు అవగాహన కల్పించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం మెప్మా విభాగం సిబ్బంది , ఆర్ పి లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా తడి చెత్త , పొడి చెత్త వేరు చేయడం , తడి చెత్త ను కంపోస్ట్ గా ఇంటి వద్దనే మార్చుకునే ప్రక్రియ గురించి వివరించారు. హాజరైన వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు . ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రటరీ రాజు, సూపరింటెండెంట్ ఆంజనేయులు , సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , టి ఎం సి ఊర్మిళ , సి ఓ శ్వేత , ఆర్ పి లు పాల్గొన్నారు.తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ , సెక్రెటరీ రాజు కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , శంకర్ నాయక్ , బాల రాజ్ కుమార్ , దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు , నగునూరి సుజాత , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , కల్వల సంజీవ్ , దుబాసి మల్లేష్ , నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఆంజనేయులు , సీనియర్ అసిస్టెంట్ మనోహర్ , ఎ ఇ లు మునీ%శీ%దర్ , మీర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.




# రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక : పోలీస్ కమీషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపిఎస్**





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్., (ఐజి) , అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈసందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, ఇన్స్పెక్టర్ లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్,మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలల రక్షణ చట్టాలపై అవగాహన



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోగురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల రక్షణ మరియు సంరక్షణ చట్టాలపై జిల్లా కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, ఆర్. సతీష్ కౌన్సిలర్ అవగాహణ కల్పించారు. విద్యార్థులు వారి హక్కులకు బంగ%శీ% కలిగినపుడు 1098 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులచే సెల్ ఫోన్ వాడడం వలన కలిగే అనర్థాలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్. ఎం. ఇస్రాయిల్, ఉపాధ్యాయులు గద్దం జగదీశ్వర్, భూమయ్య, రాజేశ్వరి, శంకరయ్య, రమాదేవి, ప్రే%శీ%కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీఎంబిని సందర్శించిన గాయత్రీ కళాశాల విద్యార్థులు




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్**

గాయత్రి జూనియర్ మరియు డిగ్రీ విద్యార్థులు గురువారం రోజున సీసీఎంబి సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజీ హబ్సిగూడ హైదరాబాద్ ఓపెనింగ్ డే సందర్భంగా లైఫ్ సైన్స్ విద్యార్థులు సందర్శించారు దీనిలో భాగంగా విద్యార్థులు డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ డిఎన్ఏ సిక్వెన్సింగ్ జినోమిక్స్ మ్యుటేషన్స్ మరియు స్పెక్ట్రోస్కోపీ ఈ పరిశోధనల గురించి అవగాహన పొందారు గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇట్టి సందర్శనాలు చేయడం వలన విద్యార్థులలో నైపుణ్యత సృజనాత్మకత పెరుగుతుందని తెలియజేశారు అధ్యాపకులు రాజు ఆమని స్పందన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలల్లోనూ దసరా సెలవులను కచ్చితంగా అమలుచేయాలి...

**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్**
**ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**
**దసరా సెలవులను కచ్చితంగా అమలుచేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి..**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్ )**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లోనూ కచ్చితంగా అమలుపరచాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... ప్రతిష్ఠాత్మకంగారాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన దసరా సెలవులు అక్టోబర్ 2 నుంచి 14 వరకు, ప్రతి ప్రైవేట్ పాఠశాల కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. దసరా సెలవుల్లో వర్క్ షాప్ లు, స్టడీ అవర్స్, ప్రత్యేక తరగతుల పేరుతో పాఠశాలలు నిర్వహించి విద్యార్థులను, ప్రైవేట్ టీచర్స్ ను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా దసరా సెలవులలో పాఠశాలలో నిర్వహిస్తే అట్టి పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ కమిషనర్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అవసరమైతే విద్యా శాఖ నిబంధనలు అతిక్రమించిన పాఠశాలల యాజమాన్యాల మీద చర్యలకై న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి నాగరాజు, సురేష్, లావణ్య తదితరులుపాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్



**నల్గొండ/అడవిదేవులపల్లి/ సెప్టెంబర్ 26 / అక్షరం టౌన్ న్యూస్ :**

అడవిదేవులపల్లి నూతన ఎస్ఐగా వి.శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా అడవిదేవులపల్లి ఇంచార్జ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గురువారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలు మరియు ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా, గంజాయి, నాటు సారా నిర్మూలన వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తానని అన్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# గోపాలరావుపేట గ్రామంలో దోమల మందు పిచికారి...

**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, సెప్టెంబర్ 26,(అక్షరంన్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారిణి దుర్గాభవాని ఆధ్వర్యంలో గురువారం దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లలో దోమలు నిలవకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృశ్య మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. దోమతెరలను విధిగా వాడాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలో పాల్గొన్నారు.



# ఎన్నికలు రావు... వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 26:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎజెండా పెట్టుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు గురువారంనియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో బ్రహ్మాండమైన మెజారిటీ అందించారాని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉంటే అభివృద్ధి, పరిపాలన సజావుగా ఉంటుందనే ఎవరెన్ని విమర్శలు చేసినా, పరోక్షంగా ఓడించాలని చూసినా ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు. ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పై చేర్చినట్లు తెలిపారు. ఇచ్చిన ప్రతీ రీప్రజంటేషన్ పై సానుకూలంగా స్పందించారాని వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వెనకబడిన నియోజకవర్గంగా, పేద ప్రజలు అధికంగా ఉన్న నియోజకవర్గంగా ఉందని అన్నారు. గత 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయ అవినీతి, అక్రమాలు రాజకీయం అంటే పదవులు, పథకాలు అమ్ముకోవడం అనే విధంగా చేశారని, కాని ఇప్పుడు రాజకీయం అంటే సంక్షేమం, ప్రజా సేవ, నీతి నిజాయితీ అనే కొత్త నిర్వచనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే నిజాయితీగా పని చేస్తూ రూపాయి ఆశించకుండా అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కష్టపడి పని చేసే వారికే పదవులు వస్తాయని స్పష్టంచేశారు,నియోజకవర్గంలో వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి రావాలంటే 100పడకల అస్పత్రి నిర్మించాలని దానికి నిధులు, ఆర్టీసీ ల్యాండ్ అలాట్ మెంట్ చేయాలని కోరగానే సానుకూలంగా స్పందించిన సీఎంవెంటనే కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారాని అన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అయింది కాని కార్యాలయాలు లేవని చెప్పగానే సీఎం సానుకూలంగా స్పందించారాని అలాగే ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటులో ఘనపూర్ నియోజకవర్గానికి అవకాశం కల్పిస్తానని చెప్పారని వెల్లడించారు. మేజర్ గ్రామ పంచాయతీ అయినా ఘనపూర్ ను మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని చెప్పడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నీటి పారుదల శాఖకు సంబంధించి తెలిపిన పనులన్నింటిని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గంలో 100కోట్లు ఆర్ అండ్ బి రోడ్లకు, మరో 100కోట్లు పంచాయతీ రాజ్ రోడ్లకు కేటాయించాలని కోరినట్లు వివరించారు. చిల్పూర్, వేలేరు మండలాల్లో మండల కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు ఇస్తానాని చెప్పినట్లు తెలిపారు. వీటన్నింటికి త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని,



నవంబర్ నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు,గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారాని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్నప్పుడు ప్రజా స్వామ్యం గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. కోర్టుల పైన గౌరవం ఉందని కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగానే ఉందని తెలిపారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి చాలా చూశానని అన్నారు. స్థాయిలేని వ్యక్తుల గురించి నేను మాట్లాడానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెల్కపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి.

**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్ )**



తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129 వ జయంతి గురువారం తెల్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఐలమ్మ విగ్రహనికి స్థానిక తహసిల్దార్ జాకిర్ అలీ ఎంపీడీఓ శ్రీనివాసులు. గ్రామపంచాయతీ ఏవో భాస్కర్ రజక సంఘము గౌరవ అధ్యక్షులుబక్కయ్యలు పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మణ్. కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు. సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య.మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ విజయలక్ష్మి. కాంగ్రెస్ నాయకులు బాల గౌడు. నిస్సార్. శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ మొగలి నిరంజన్.రజక సంఘం నాయకులు మెట్రో శివ. అబ్బాస్. భాస్కర్.పవన్ కుమార్. వెంకటయ్య. శివకృష్ణ. లింగస్వామి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బయో మైనింగ్ ద్వారా డంపింగ్ యార్డులోని చెత్త నియంత్రణకు చర్యలు

**బయో మైనింగ్ ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం**

**బయో మైనింగ్ ప్లాంటు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్: జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ సెప్టెంబర్.26/ అక్షరం న్యూస్**




బయో మైనింగ్ ద్వారా డంపింగ్ యార్డుల్లోని చెత్త నియంత్రణకు చర్యలు తిసోకొనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ ల ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం పై ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మున్సిపల్ కమిషనర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ ల్లోని డంపింగ్ యాడ్లలో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన చెత్తను మిషన్ల ద్వారా శు ద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. వివిధ పరిమాణంలో ఉన్న వ్యర్థాలు అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు వంటివి, ప్లాస్టిక్ మెటీరియల్ ను రీసైక్లింగ్ చేయగలిగినవి, రీసైక్లింగ్ చెయ్యలేనివి వివిధ దశలలో బయటకు వస్తాయన్నారు. గ్లాస్ ను కూడా ఫర్నేస్ లో వేసి రీసైకిల్ చేసి, అన్ని వేరు వేరు చేయగా వచ్చిన మెటీరియల్ ను వర్మీ కంపోస్ట్ గా మార్చగలిగే మ్యాన్యుర్ ను పార్కుల్లో మొక్కలకు, డివైడర్ లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుందని, మిగిలిన రాళ్లను లెవెల్ ఏరియాను కప్పి పెట్టడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలోని బయోమైనింగ్ ప్లాంటును ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తశుద్ధి అనంతరం డంపింగ్ యార్డ్ లోని కాళీ ప్రదేశాలలో సుబాబులు, జామాయిల్ సాగు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలలో ఆదాయ వనరులుగా బాంబో మొక్కలు మరియు బాదం మొక్కలు సాగు చేయడం ద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్ రావు, మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నివారణ అధికారి రవీందర్ మరియు నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 26:**
గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడంలో గ్రామ సహాయకులు తగిన జా గ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఈవో డి.సరిత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన వివిధ గ్రామాలలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా తదితర అంశాలపై వాటర్మెన్లకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి డిప్యూటీ సీఈవో సరిత హాజరై మాట్లాడారు. తాగు నీటి సరఫరాలో ఎలాంటి సమస్య తలెత్తిన అధికారుల సూచనలతో సత్వరమే పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నార సి. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, మిషన్ భగీరథ ఈఈ వి.శ్రీకాం త్. ఎఐ అబ్దుల్ హసన్, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీ కి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్):**




శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక,ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి కొనియాడారు.చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేతపట్టి,నైజాం సర్కార్తో పాటు,విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆనాడు నిరంకుశ పెత్తందార్ల , దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు.భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని అన్నారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్, నాయకులు కండె రమేష్, కండె సంజీవ్, నక్క సునీల్, రాజయ్య, ప్రవీణ్, కొమ్ముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంపై ప్రభుత్వం దృష్టి ప్రభుత్వ పాఠశాలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హామి

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్ )**



విద్యార్థులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పనిసరిగా తీరుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని వాటిలో నెలకొని ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. అనేక గ్రామాలలో పాఠశాలల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని నూతన భవన నిర్మాణాలకు ముఖ్యమంత్రితో మరియు జిల్లా కలెక్టర్ మంత్రుల సహకారంతో అత్యధికంగా నిధులను తీసుకువచ్చి తన హయాంలోనే పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు విద్యార్థులు కూడా విద్యలో రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు విద్యా అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు

## చిట్టి డబ్బులు అడిగితే కులం పేరుతో తిడుతున్నాడు

**ఎస్ మేమున్నాం చిట్ ఫండ్ యజమాని రితీష్ రెడ్డిపై గిరిజనుడి ఫిర్యాదు**

**న్యాయం కోసం డిఎస్పీని ఆశ్రయించిన భూక్య హాతీరాం**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.26/ అక్షరం న్యూస్:**




కొత్తగూడెం చీటి పాడిన డబ్బులు ఇవ్వమని అడగడానికి వెళ్తే కులం పేరుతో దూషించి బెదిరింపులకు గురిచేసిన ఎస్ మేమున్నాం చిట్ ఫండ్ నిర్వాహకుడు రితీష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా అశ్వాపురంకు చెందిన భూక్య హతీరామ్ కొత్తగూడెం డిఎస్పీ ని ఆశ్రయించాడు. దీనికి సంబందించిన వివరాల్లోకి వెళితే ఎస్ మేమున్నాం చిట్ ఫండ్ ప్రైవేట్ కంపెనికి చెందిన కొత్తగూడెం బ్రాంచ్ లో 2019 నవంబర్ న తన పేరుతో 10 లక్షల చిట్టిలో (ఎస్ఎంకేటీఓ2పి-24) చేరి ప్రతి నెల రూ:20,000 చొప్పున కమిషన్ పోను 31 నెలలు గాను రూ.4,50,000/- కట్టానని, అనంతరం 31వ నెలలో చిట్టి పాటలో 2022 ఆగస్ట్ 23 తేదీన రూ. 10 లక్షల చిట్టిని రూ: 2,62,000 లకు పాడగా తనకు రావాల్సిన రూ:7.38,000 లో విడతల వారిగా రూ:2,50,000/-లను చెల్లించారనీ, మిగిలిన డబ్బులు రూ.4,88,000/- ఒక నెల తర్వాత వడ్డీతో కలిపి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి ఆ డబ్బులు ఇవ్వడం లేదని, కొత్తగూడెం గణేష్ టెంపుల్ బ్రాంచ్ ను గత సంవత్సరం కిందే మూసేశారని తెలుసుకుని, భద్రాచలంలో ఉన్న చిట్ ఫండ్ యజమాని అయిన రితీష్ రెడ్డి ఇంటికి వెళ్తే నా ఇంటికి ఎందుకొచ్చావురా అంటూ బండ బూతులు తిడుతూనే ...కులం పేరుతో తిడుతూ సమాజంలో ఎంతో గౌరవమనన్నలు పొందుతున్న నా పరువు తీద్దామని వచ్చావా మళ్ళీ డబ్బులు అంటూ వస్తే నాపైనే కేసులు పెడతా అంటు హెచ్చరించాడన్నారు. ఎస్ మేమున్నాం చిట్ ఫండ్ యజమాని రితీష్ రెడ్డి పలుకుబడికి భయపడి ఇన్నాళ్లు బయటకు రాలేదని కానీ ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్న కారణంతో కొత్తగూడెం డిఎస్పీ తనకు న్యాయం చేస్తారన్న నమ్మకంతో ధైర్యంగా ఫిర్యాదు చేసానని బాధితుడు హతిరాం తెలిపారు.

## అనుమతులు లేకుండా ఎన్ఎస్పీ కాలువపై నిర్మాణం చేపట్టిన....

**ఇంటిని వైరా మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రోక్లైన్ తో కూల్చివేత...**



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 14 వార్డు శాంతినగర్ ఎస్టీ కాలనీ రైతు వేదిక సమీపంలోని ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్ఎస్పీ కాలువపై నిర్మాణం చేపట్టిన ఇంటిని మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రోక్లైన్ తో కూల్చివేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఎస్టి కాలనీ పక్కన ఎన్ఎస్పి కెనాల్ స్థలాలను కొంతమంది ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణాలను చేపట్టారు ఇటీవల కాలంలో ప్రభుత్వా అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టడంతో మున్సిపల్ కమిషనర్ వేణు టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్ నిర్మాణ పనులను పరిశీలించి, ప్రోక్లైన్తో బిల్డింగ్ నిర్మాణాన్ని తొలగించారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపడుతున్న భవనాలను హైడ్రా అమలు చేయడంతో అక్రమ నిర్మాణం పనులను కూల్చి వేశారు. దీంతోపాటు మరి కొంతమంది స్థానికులు ఖాళీగా ఉన్న ఎన్ఎస్పి కెనాల్ పై ఏర్పాటు చేసిన పల్లె పకృతి వనంలో ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు కర్రలు జెండాలు నిలిపి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్ రెవెన్యూ అధికారులు పోలీసులు పాల్గొన్నారు. రైస్ మిల్లు పై సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు... సీఎంఆర్ రైస్ ట్రాన్స్పోర్ట్ పై విచారణాచేపట్టిన అధికారులు..

# బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ






### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/సెప్టెంబర్26/అక్షరం న్యూస్**
మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ లు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం పై ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లోని డంపింగ్ యార్డ్లలో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన చెత్తను మిషన్ల ద్వారా శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పరిమాణంలో ఉన్న వ్యర్ధాలు అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు వంటివి, ప్లాస్టిక్ మెటీరియల్ లోను రీసైక్లింగ్ చేయగలిగినవి, రీసైక్లింగ్ చెయ్యలేనివి వివిధ దశలలో బయటకు వస్తాయన్నారు. గ్లాస్ ను కూడా ఫెర్నెస్ లో వేసి రీసైకిల్ చేసి, అన్ని వేరు వేరు చేయగా వచ్చిన మెటీరియల్ ను వర్మీ కంపోస్ట్ గా మార్చగలిగే మ్యాన్యుర్ ను పార్కుల్లో మొక్కలకు, డివైడర్ లో మొక్కలకు ఎరువుగా ఉపయోగ పడుతుందని, మిగిలిన రాళ్లను లో లెవెల్ ఏరియాను కప్పి పెట్టడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో బయోమైనింగ్ ప్లాంటును ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తశుద్ధి అనంతరం డంపింగ్ యార్డ్ లోని కాళీ ప్రదేశాలలో సుబాబులు, జామాయిల్ సాగు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలలో ఆదాయ వనరులుగా బాంబో మొక్కలు మరియు బాదం మొక్కలు సాగు చేయడం ద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్ రావు, మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నివారణ అధికారి రవీందర్, నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులంద రికీ, లాభాలలో వాటా ఇవ్వాలని, డైరెక్టర్ (పా) కి వినతి పత్రం

**షరతులు లేకుండా,5,వేలు ఇవ్వాలి షేక్ యాకుబ్ షావలి ఐఎన్యూస్ రాష్ట్ర అధ్యక్షులు**






**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ లియూనియన్, ఐఎఫ్టియు , ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెం, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర రెడ్డి కి, వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు, షేక్ యాకుబ్ షావలి, కొత్తగూడెం రీజియన్లి లిఅధ్యక్ష కార్యదర్శులు, ఆర్ మధుసూదన్ రెడ్డి, పెద్ద బోయినసతీష్లి లివివరిస్తూ సింగరేణి చరిత్రలో కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా ప్రకటన చేయడం సింగరేణిలోలి లిగుర్తించదగిన విషయమన్నారు. సింగరేణిలో విప్లవ కార్మిక సంఘాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు కూడాలి లిప్రభుత్వం సింగరేణి మీద ఒత్తిడితోనే ఈ ప్రకటన చేయవలసి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం గత చైర్మన్ మీదా అనేక రకాలలి లిఒత్తిడి చేసిన పెడచెవిన పెట్టారని అన్నారు. అందుకనే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు కూడా గత ప్రభుత్వాన్ని పక్కన పెట్టారని గుర్తుచేశారు.లిసింగరేణి ఓబి, కన్వీనియన్స్, కోల్లి లిట్రాన్స్ఫోర్ట్ వేబ్రిడ్జ్, లోడింగ్లి లిఅన్లోడింగ్,సులబ్లి లిసోలార్, ట్యాగ్ సిస్టం తదితరసింగరేణిలోనీ అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులకు ఏషరతులులి లివిధించకుండా పేచీలు, పెట్టకుండా, ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ లాభాలలో వాటాలి లిప్రకటించినందుకు వివాదం లేకుండా అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులకు ఒక్కొక్కరికి 5,000వేల రూపాయలు అందే విధంగా చూడాలని సింగరేణి అధికారులకు విజ్ఞప్తిచేశారు.ఈహక్కును ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు,రేవంత్ రెడ్డిపజాప్రభుత్వంలో కాంట్రాక్టు కార్మికులకోసం లాభాలలో వాటా కేటాయించడాన్ని చూస్తే కార్మికుల మీద మంచిసదాభిప్రాయంతో సానుకూలంగా కనిపిస్తున్నట్టుగా కార్మి కులు భావిస్తున్నారని అన్నారులి.గతఏడు సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్ట్, కార్మికుల జీతాలు పెరగలేదన్నారు. ఈ ప్రభుత్వం జీవో నెంబర్ 22 కు గెజిట్ విడుదల చేసి జీతాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పాల్గొన్నారు

## ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం సామెల్ కార్తీక్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 26 అక్షరం ప్రతినిధి**
శేరిలింగంపల్లి తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి, నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన 106 డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, కార్యక్రమంలో యువజన, విద్యార్థి, అసెంబ్లీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజాసంఘాల అద్వర్యంలో ఘనంగా తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు ఐలమ్మ జయంతి,

**ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దాం,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మారేడు శివ శంకర్.**




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్ )**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ జయంతిని గురువారం సిపిఐ ప్రజాసంఘాల అద్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మారేడు శివ శంకర్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీజ్జా శ్రీనివాసులు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకార విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను పోరాడి స్ఫూర్తిని చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ .తెలంగాణ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన వీరనారి. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళలోకాన్ని స్ఫూర్తినిచ్చిన వీర వనిత నిజాం నిరంకుశ పాలన నుంచే విముక్తి పొందేందుకు కమవీరోచిత పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ చాల గొప్పదని వారు అన్నారు.దున్నేవాడిద భూమి అని సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ఓ నిప్పు రవ్వ వంటిది ఎంతోమందికి స్ఫూర్తి నింపి వారిని చైతన్యం పరుస్తూ అటు రైతులను ఇటు కూలీలను ఏకం చేసి ఉద్యమాలు చేసిన వరంగల్ జిల్లాలో కృష్ణపురంలోని పుట్టిన ఐలమ్మ భూమినే నమ్ముకుని పాలకుర్తిలో వ్యవసాయం చేసుకుంటూ రోజుల్లో నిజం అరాచకాలను దొరల అణిచివేతను ఎక్కువయ్యాయి . అప్పటికే ఆంధ్ర మహాసభల్లో చేరిన ఐలమ్మ ప్రజలపై జరుగుతున్న అరాచకాలను అణిచివేతకు ఎదురు తిరిగి దేనికి భయపడకుండా భూ పోరాటాన్ని సాగించింది ప్రత్యర్థులు ఎన్ని దాడులు చేసిన ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు గురిచేసిన తన పోరాటాన్ని మాత్రం ఐలమ్మ ఆపలేదు అలా ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన చివరికి లక్షల ఎకరాలు పంపకానికి కారణమైంది. అల ఎందరి లోనూ స్ఫూర్తి నింపిన ఐలమ్మ వయోభారంతో 90 ఏళ్ల వయసులో 1985 సెప్టెంబర్ 10న కన్నుమూసింది ఆమె మరణం తర్వాత మన తెలంగాణలో ప్రతి జిల్లాలో ప్రతి మండలాల్లో ప్రతి గ్రామాల్లో ఆమె విగ్రహాన్ని పెట్టి ఆమె జయంతి వర్ధంతిని ఆమెకు నివాళులు అర్పిస్తారు, కానీ ఆమె ఆశయాలు కూడా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు, డి ఆంజనేయులు, నాగర్ కర్నూల్ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపి చారి, ఏఐటీయూసీ నాయకులు సి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడాల బాల పేరు, నరసింహ తదితరులు పాల్గొన్నారు,

## మండల విద్యాధికారికు సన్మానం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 26, అక్షరం న్యూస్.**
నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ రాజయ్య నూప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి రాజేశం, మండల అసోసియేట్ అధ్యక్షులు శివశరణం, రాష్ట్ర బాధ్యులు శ్రీ దూడం సురేష్ విద్యాసాగర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జె కృష్ణమూర్తి ,వీణ, నాగజ్యోతి,స్వప్న , సదానందం, రజియా తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ కొత్తపల్లి ప్రధాన రహదారిపై సిపిఐ ధర్నా, రాస్తారోకో**




**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్):**
నాసిరకం పనులు చేపడుతున్న ఎల్కతుర్తి- సిద్దిపేట హైవే నిర్మాణ కాంట్రాక్టర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం బీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల సిపిఐ నాయకులతో కలిసి హైవే నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి ప్రధాన రహదారిపై సిపిఐ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసిరకం కంకర, ఇతర సామాగ్రి వినియోగిస్తూ నాణ్యతను పాటించడం లేదని ఆరోపించారు. రోడ్డు నిర్మాణం పూర్తి కాకముందే ధ్వంసం అవుతున్నదన్నారు. కాంట్రాక్టు పనులు దక్కించుకుని నెలలు గడుస్తున్నా పనులు సకాలంలో పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని, తద్వారా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు పై కంకర తేలి, దుమ్ము, దూళీతో సమీప గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ హైవే పై ఓవర్ లోడ్ వాహనాలు నియంత్రించాలని, రోడ్డు సకాలంలో పూర్తి కాకపోవడంతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారించాలన్నారు. నాసిరకం పనులు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్ ను ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ ,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఊటుకూరి రాములు,కర్రె లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిరబోయిన కరుణాకర్, మోతె లింగారెడ్డి, మునిగాల బిక్షపతి, మంచాల రమాదేవి, కె. వెంకటరమణ, కొట్టెపాక రవి,శంకర్ నాయక్,మంచాల తిరుపతి, మర్రి విజయ్, గడ్డం రాజనర్సు, మార్పు కృష్ణారెడ్డి, నిమ్మల మనోహర్,బత్తిని సదానందం, రావుల తిరుపతి, టేకుమట్ల కుమారస్వామి, శనిగరం రాజ్ కుమార్, పంతనం స్వామి,మార్పు సంజీవరెడ్డి, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 26:**
మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల కోసం స్వచ్ఛ-హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంను డిప్యూటీ సీఈవో డి.సరిత సందర్శించి జీపీ పారిశుధ్య కార్మికులకు హెల్త్ కార్డులు, ఇన్సురెన్స్ బాండ్లతో పాటు హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని జీపీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి కమలహాసన్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత, కారోబార్ హజ్మత్, దీప తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం రామగుండం ప్రజల కోసం శ్రమించే మక్కాన్సింగ్ ను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదు... కాలం చెల్లిన నాయకుడు కోరుకంటి చందర్

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ప్రతినిత్యం ఈ ప్రాంత అభివృద్ధి కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా పరితపిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నగర అద్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్ మహంకాళి స్వామి హెచ్చరించారు
గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్ ఠాకూర్ పట్ల కోరుకంటి చందర్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. కేవలం ప్రకటనలకే పరిమితమై గత ప్రభుత్వం రామగుండం అభివృద్ధిని పూర్తిగా విస్మరించడమే కాకుండా ఓపెన్ కాస్ట్ ఏర్పాటుతో బొందల గడ్డగా మార్చిందని ఆరోపించారు. దీనికి తోడు అవినీతి, అక్రమాలు అధికమైన నేపథ్యంలో స్థానిక ప్రజలు గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని సూచించారు. నికార్సైన పాలనతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్థానిక నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించేలా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో పీసీ పటేల్ కంపెనీకి చెందిన 800 మంది స్థానికేతరులను వారి ప్రాంతాలకు పంపించడం జరిగిందని, రామగుండం ఎరుల కర్మాగారం లో కూడా స్థానికులకే ఉద్యోగాలు కల్పించే విషయమై యాజమాన్యానికి నోటీసును అందజేయనున్నట్లు తెలిపారు. కాలం చెల్లిన నాయకునిగా మిగిలిపోయిన కోరుకంటి చందర్, ఉనికి కోసం ఎలాంటి ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మబోరని సూచించారు. అవినీతి రహిత పాలనతో అభివృద్ధి సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు లేదని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు. శ్రీనివాస్, కొలిపాక సుజాత, ముస్తఫా, పెద్దెల్లి ప్రకాష్, మారెల్లి రాజిరెడ్డి, బొమ్మక రాజేష్, కళ్యాణి సింహాచలం, నజీమ్, కౌటం సతీష్, యుగేందర్, దూళికట్ట సతీష్, అబీదు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాడు గ్రామాన్ని సందర్శించిన ఏడూళ్లబయ్యారం ఎస్సై రాజ్ కుమార్...



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్ 26(అక్షరంన్యూస్):**
పినపాక మండల పరిధిలోని చింతలపాడు వలస ఆదివాసి గ్రామం లో గురువారం ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ స్పెషల్ ఫోర్స్ బృందం తో కలిసి పర్యటించారు. అక్కడి వలస ఆదివాసి ప్రజలను కలిసి వారి య్నొక్క సమస్యలను , వారి ఆరోగ్య పరిస్తితిలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చిన, ఏ కష్టం వచ్చిన వెంటనే తనను కలవవచ్చు అని అన్నారు .అనంతరం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మీ గ్రామాలలో చుట్టూ ఎవరైనా కొత్త వ్యక్తులు ,అనుమానిత వ్యక్తులు కనపడితే మాకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. అదే విధంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సత్ర్పవర్తన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్ స్పెషల్ ఫోర్స్ బృందం, పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 26, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం, భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రోజు దుర్గబాయి మహిళ శిశు వికాస కేంద్రం, ఎల్. ఎం.డి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్, బ్యూటిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తరగతుల్లో శిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ తరగతులలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ టైలరింగ్ ,బ్యూటిషన్ కు సంబందించిన సమగ్రిని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్ర సంస్థ యాజమాన్యంతో, తెలంగాణ ఉమెన్స్ కో- ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి. బండ్రు శోభారాణి తో కలిసి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే శిక్షణ తరగతులను ప్రారంభించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తపనతో ఉపాధ్యాయులున్నారని కొనియాడారు. ప్రభుత్వం తరఫున విద్యాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికలకు చదువుతో పాటు అన్ని రకాల నైపుణ్యాలను అందించడం కోసం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను విద్యార్థులను ఉపయోగించుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని విద్యార్థులను ఎమ్మెల్యే కోరారు. ఆ తర్వాత జరిగిన మరో కార్యక్రమం లో పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మేనేజర్ విజయ శ్రీ, డిస్ట్రిక్ట్ మేనేజర్ జయశ్రీ , గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం .స్వప్నతో పాటు విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్ ప్రతినిధి**
గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 - సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడుతూ దొరోడు ఏం చేస్తాడ్రా అని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హరికృష్ణ చారి గోపి నగర్, బేరి చంద్రశేఖర్ యాదవ్, సత్యమ్మ, నీలమ్మ, కుమ్మరి కుంట్ల సౌజన్య, కంపాటి మల్లమ్మ, కుమ్మరి కుంట్ల కోటమ్మ, సాకలి నాగరాజు రజక రసాల బాలు, ఏం మహేందర్, శ్రీనాథ్, సతీష్, శేఖర్, కృష్ణ, అశోక్, రాజేష్, గురుమూర్తి సాగర్ మేస్త్రి, మరియు బీసీ నాయకులు మై బీసీ మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బిఆర్ ఎస్ పార్టీ



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని ఇటీవల వెలుబేల్లి గ్రామంలో ఆనారోగ్యంతో చనిపోయిన పాయిండ్ల సాంబయ్య కుటుంబానికి వెలుబేల్లి మాజీ ఎంపిటిసి మోకాళ్ళ సంతోషరాణి - వెంకటేష్ గారు తమ వంతు సహాయంగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొనుకటి సంపత్ పార్టీ సినీయర్ నాయకులు బట్టు సారయ్య దాట్ల రమేష్ దాట్ల పృథ్వీ రాజ్ మోకాళ్ళ అశోక్ నేతుల అంజయ్య, కొనుకటి చిన్న కొమురయ్య , దొంగల అశోక్ సింగారబోయినా కుమార్ అలుబోజు వెంకన్న తొల్లెం శ్రీకాంత్ పెనుక వినోద్ మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో ధాన్యం లేక ఖాళీగా దర్శనమిచ్చిన గోడౌన్‌లు...





**50 కోట్ల విలువైన 25 వేల మెట్రిక్ టన్నుల దాన్యం మాయం...రైస్ మిల్లు`ఎజమాని పై కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు...నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన దాన్యం తరుగు రావడం వల్ల నష్టం జరిగిందన్న నిర్వాహకులు...**

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లాలాపురం సమీపంలోని సర్ రైస్ మిల్లు పై సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసే సీఎంఆర్ రైస్ ట్రాన్స్పోర్ట్ చేయకపోవటం తో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రైస్ మిల్లులో ధాన్యం లేక గోడౌన్ లు దర్శనమిచ్చాయి.. దీంతో అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో కోట్లాది రూపాయల విలువైన 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం అయినట్లు వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాన్ని మోసంసేసిన రైస్ మిల్లు యజమానిపై సివిల్ సప్లై అధికారులు కేసు నమోదు చేసారు. నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన దాన్యం తరుగు రావడం వల్ల నష్టం జరిగిందంటున్న నిర్వాహకులు తెలిపారు. దాడుల్లో సివిల్ సప్లై డిఎం గంటా శ్రీలత , డిఎస్ ఓ చందన కుమార్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ అధికారులు కమల్ పాష, ఆర్ పుల్లయ్య స్వామి, దాస్ సివిల్ సప్లై అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రోటీన్స్ శాతం పెరిగి పిల్లలలో వ్యాధి

### నిరోధక శక్తి పెరిగి వ్యాధులను ఎదుర్కొనే శక్తి వస్తుంది. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్)**
తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగనవాడి కేంద్రాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు . అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలలో పోషక ఆహార లోపమునకు గురైన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తహీనత పరీక్షలు మరియు ఎత్తు బరువు పరీక్షలను నిర్వహించే ఎవరైతే వయసుకు తగ్గ ఎత్తు మరియు ఎత్తుకు తగ్గ బరువు లేని వారికి వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ తగు ఆరోగ్య సూచనలు చేశారు. పిల్లలలో పోషకాహార లోపం లేకుండా ఉండాలంటే వారికి ఎక్కువగా ప్రోటీన్స్ ఉన్న ఆహారమును అనగా పప్పు పప్పుతో పాటు ఆకుకూరలు అదేవిధంగా పాలు మొదలైనవి తీసుకోవడం వల్ల ప్రోటీన్స్ శాతం పెరిగి పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులను ఎదుర్కొనే శక్తి వస్తుంది. ఈ పోషకాహార లోపమునకు గురైన వారికి బాలామృతం అదనపు దోసును కొన్ని రోజులు ఇచ్చి పరిశీలించి, వారి యొక్క ఆరోగ్య స్థితిని గమనించి వారిలో ఆరోగ్యం మెరుగైనట్లయితే అంగన్వాడీ కేంద్రంలోని వారికి చికిత్స చేయడం జరుగుతున్నది. లేనియెడల ఎవరైనా పిల్లలు తీవ్ర పోషణకు గురైనప్పుడు వారిని జిల్లా కేంద్రమునకు పంపి తగు వైద్య మరియు పోషకాహార చికిత్స అందించవలసి ఉంటుందని పిల్లలు తల్లిదండ్రులకు వైద్యాధికారి సూచించారు. . ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల భద్రమ్మ , అంగన్వాడి సూపర్వైజర్ రోజా కుమారి, సత్యవతి, హరీష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండోవ డివిజన్ అంగన్వాడి సెంటర్లో అన్నప్రాసణ సీమంతం, అక్షరాభ్యాసం



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనీ అంగన్వాడి సెంటర్ లో గురువారం అంగన్వాడి టీచర్ బి సరిత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సిమంతం మరియు పిల్లలకు అక్షరబ్యాసం అన్నప్రాసం జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసం చేపించారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా పేద ప్రజలకు పౌష్టికరమైన ఆహారం అందిస్తూ గర్భిణీలకు ప్రత్యేకంగా ఆశ వర్కు ద్వారా ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని ప్రతిరోజు పరిశీలిస్తూ వారికి కూడా ఆరోగ్యపరంగా జాగ్రత్త తీసుకునేల ప్రతి రోజు కౌన్సెలింగ్ ఇస్తూ పౌష్టికరమైన ఆహారం అందజేసే కార్యక్రమని అంగడి వాడి కేంద్రాల ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, ఉత్తంకుమార్ రెడ్డి గారికి,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి మరియు మా డివిజన్ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని మా రెండోవ డివిజన్ కు మరియు రామగుండం కు ఒక పెద్ద కొడుకుగా బాధ్యతగా ఉంటున్న 24/7 రామగుండం అభివృద్ధి కోసం హర్నిశలు కృషి చేస్తున్నా మన ప్రియతమా నాయకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఈ సందర్భంగా మా రెండో డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,రెండోవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో,రామగుండం మండలం మెడికల్ అపిసర్ డాక్టర్ సాదిక్ పాషా,సూపర్వేజర్ వి సరస్వతి,పెనుగొండ తిరుపతి, కాలని ప్రజలు పాల్గొన్నారు

# వైరా మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు..

### కరపత్రం విడుదల చేసిన ఆలయ కమిటీ సభ్యులు..ప్రతిరోజు కోలాహలంగా బతుకమ్మ ఆటపాటలు..

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్)**



వైరా: స్థానిక పట్టణంలో హనుమాన్ బజార్ నందుగల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వచ్చేనెల 03-10 -2024గురువారం నుండి 12-10 -2024 శనివారం వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు ప్రత్యేక అలంకారములతో కమిటీ వారి అధ్యక్షతన ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ బొడ్డుపల్లి వాసుదేవ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడునని ఆలయ కమిటీ చైర్మన్ బండారు తిరుపతిరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా కరపత్రం విడుదల చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 గంటలకు అమ్మవారికి పంచామృత అభిషేకం,ఉదయం 9 గంటలకు అమ్మవారి దివ్య దర్శనం, సాయంత్రం 6:30 కు అమ్మవారికి పూజా కార్యక్రమాలు,ప్రతిరోజు రాత్రి బతుకమ్మ ఆటపాటలు నిర్వహించబడతాయని, పాల్గొన్న మహిళలకు అమ్మవారు ధరించిన చీరలు డ్రా లో గెలుపొందిన వారికి ఇవ్వబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారు తిరుపతిరావు, అర్చకులు బొడ్డుపల్లి వాసు దేవశాస్త్రి,రంగు బట్ట రాజశేఖర్ శాస్త్రి,ఓర్సుశీను, దుర్గ,వేముల కోటేశ్వరరావు, రాములు, బాలయ్య, ఆంజనేయులు, పల్లపు కొండలు, దేవుళ్ళ కృష్ణ,నారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



### హర్షసాయి కేసులో మరో ట్విస్ట్..

## మరో ఫిర్యాదు అందుకున్న పోలీసులు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

యువతిని నమ్మించి మోసం చేశాడని ఆరోపణలు ఎదుర్కుంటున్న ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్షసాయిపై బాధితురాలు గురువారం మరో ఫిర్యాదు చేశారు.హర్ష తనకు కొన్ని గంటలుగా ఈ మెయిళ్లు పంపిస్తూ వేధిస్తున్నాడని హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. ఇప్పటికే తనపై పలు మార్లు అత్యాచారం చేశాడని, రూ.2 కోట్ల డబ్బులు కూడా తీసుకున్నాడని హర్షపై ఇదే పోలీస్ స్టేషన్లో ఆమె కేసు పెట్టిన సంగతి తెలిసిందే. దర్యాప్తు ముమ్మరం..హర్షపై లైంగిక ఆరోపణల కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. అతనిపై సెక్షన్ 376, 354, 328 కింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే బాధితురాలుకు వైద్య పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. హర్ష సాయికి సంబంధించిన ఆధారాలను సేకరిస్తున్నారు. ప్రస్తుతం హర్ష సాయి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అతని కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే న్యాయపరంగా పోరాటం చేస్తామని హర్ష సాయి తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. డబ్బుల కోసమే హర్ష సాయిపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. మరోవైపు 'మెగా' సినిమా కాపీరైట్స్ కోసం హర్ష సాయి లైంగికంగా వేధించారని బాధితరాలు తరఫు న్యాయవాది ఫిర్యాదు చేశారు. హర్షసాయిపై మంగళవారం కేసు నమోదు అయ్యింది.తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి హర్ష మోసం చేశాడంటూ సదరు యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన న్యాయవాదితో కలిసి నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆమె ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హర్షసాయిపై కేసు నమోదు చేశారు. బాధితురాలి నుంచి నార్సింగ్ పోలీసులు కొన్ని ఆధారాలను సేకరించారు. మరికొన్ని ఆధారాలను సమర్పించాలని బాధితురాలిని పోలీసులు కోరారు. హర్ష సాయి నుంచి అతని ఫాలోవర్స్ నుంచి ప్రాణహాని ఉందంటూ బాధితురాలు చెప్పారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తన వద్ద నుంచి రూ. 2 కోట్లు తీసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మ్యాన్ మేడ్ వండర్ ఎలా కూలింది..?





హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారూ హైదరాబాద్ జలసౌధలో కొత్తగా నియమాకమైన 700 మంది ఏఈఈలకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ (సెప్టెంబర్ 26) నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయ్.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్?పై ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

**త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డులు: సీఎం రేవంత్ రెడ్డి**

ప్రాణాంతక క్యాన్సర్‌మహ్మామారితో ఎంతో మంది చనిపోతున్నారని.. ఇవాళ కూడా ఓ జర్నలిస్ట్ క్యాన్సర్ బారిన పడి మరణించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ విద్యానగర్?లో ఇవాళ (సెప్టెంబర్ 26) దుర్గాబాయ్ దేశ్ ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆసుపత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయాలతోనే దేశ వైద్య రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు.తెలంగాణలో ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయబోతున్నామని, ప్రతి వ్యక్తి మెడికల్ హిస్టరీ వైద్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందిస్తామన్నారు. వీలైనంత వరకు పేదలకు వైద్యసాయాన్ని అందుబాటులోకి తెస్తామని.. మా ప్రభుత్వం సంక్షేమాన్ని అమలు చేసే ప్రభుత్వమన్నారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామని.. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందేలా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత సమాజానికి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## కులగణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు: మంత్రి పొన్నం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

కులగణనపై ఎలాంటి అనుమానాలు వద్దని, కాంగ్రెస్ పార్టీ ఎవరికీ అన్యాయం చేయదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ రవీంద్రభారతిలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..భూమి కోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని, బీసీ కమిషన్ గడువు ముగిసిన వారం రోజుల్లోపే కొత్త కమిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కులగణన పూర్తి చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు.ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డగా తాను బీసీలకు అన్యాయం జరగనివ్వనని అన్నారు. కొందరు కోఠీ మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలన శవాల మీద పేలాలు ఏరుకున్నట్టుగా జరిగిందన్నారు. పదేండ్ల పాలన మేడి పండు చందంగా ఉందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే అందరూ ముందుకు సాగాలని, బంగారు తెలంగాణ సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కానీ నిధులు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మన చరిత్ర బయటికి వచ్చిందని అన్నారు. తాను ఒక సారి ఐలమ్మను చూసినట్టు చెప్పారు. మహిళా వర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడమంటే మన ఆత్మగౌరవాన్ని గుర్తించడమని అన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ.. బీసీ కమిషన్ తరపున సమగ్రంగా కులాల సమాచారం సేకరించబోతున్నామని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఐలమ్మ మనుమరాలు శ్వేత మాట్లాడుతూ.. వీరనారి ఐలమ్మది పోరాటాల చరిత్ర అన్నారు. దొరతనానికి ధిక్కార స్వరం వినిపించిన బడుగుల గొంతుక అని అభివర్ణించారు. గత ప్రభుత్వం తమను ఆహ్వానించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించిందని చెప్పారు. రజకులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## సిరిసిల్ల నేతలన్న తరపున పోరాటానికి సిద్ధం: కేటీఆర్



సిరిసిల్ల: (అక్షరంన్యూస్)

భారాస హయాంలో నేతలన్నను కాపాడుకున్నామని, ఇప్పుడు మళ్లీ ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో ఆయన మీడియాతో మాట్లాడారు.సిరిసిల్ల నేతలన్నకు రూ.3,312 కోట్ల ఆర్డర్లు ఇచ్చామని, ఉపాధి కల్పనతో నేతన్నల ఆత్మహత్యలు తగ్గాయన్నారు. "ప్రజలకు కేసీఆర్ కిట్లు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక అందజేశాం. నేతన్నలతో చీరలు నేయించి పంపిణీ చేశాం. సిరిసిల్లను మరో తిరుప్పూరు చేయడానికి కృషి చేశాం.కాంగ్రెస్ హయాంలో బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేశారు. బతుకమ్మ చీరల్లో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. దానిపై విచారణ చేయాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పాం. సిరిసిల్ల నేతన్నల తరఫున పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. మా పోరాటానికి నేతన్నలు కూడా సహకరించాలి"అని కోరారు.



## డీజేలపై హైదరాబాద్ పోలీస్ నజర్

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఏవైనా పండుగలు.. ఉత్సవాలు.. ర్యాలీలు అంటే వెంటనే గుర్తొచ్చేది డీజే.. ప్రస్తుతం డీజే ఓ ట్రెండ్‌గా మారింది. డీజే లేకపోతే ఫుల్ బోర్.. ఓ వైపు డీజే పేరుతో పెద్ద పెద్ద సౌండ్స్ పెట్టి డ్యాన్స్ చేయడం దాదాపు అన్ని ర్యాలీల్లో చూస్తున్నాం.ఈ డీజే సౌండ్స్‌పై పలు ఫిర్యాదులు వస్తున్నాయి. పెద్ద పెద్ద సౌండ్స్‌తో ఇబ్బందులు పడుతున్నట్లు నగర వాసులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో డీజేల నియంత్రణపై హైదరాబాద్ పోలీసులు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అధ్యక్షతన మతపరమైన ర్యాలీల్లో డీజే, టపాసుల వినియోగంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, మత సంఘాల ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులతో పాటు, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రాపాలీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, మత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీజే శబ్దాలపై ఫిర్యాదులు..డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ సౌండ్స్‌తో నివాసాల్లో వయసు మీరిన వారు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొందరు గుండె అదురుతుందని ఆందోళన చెందుతున్నారని, డీజే సౌండ్స్ శృతి మించుతున్నాయన్నారు. కేవలం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగానే కాకుండా మిలాద్ ఉన్ నబి వేడుకల్లోనూ డీజే నృత్యాలు విపరీతమయ్యాయని చెప్పారు. పండుగలు, ఉత్సవాలు లేదా ఏదైనా ర్యాలీల్లో డీజేలు ఎక్కువగా వాడుతున్నారని తెలిపారు. పబ్‌లో డ్యాన్సులు చేసినట్లే ర్యాలీల్లో చేస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని వివిధ సంఘాల నుంచి వినతులు వచ్చాయని తెలిపారు. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ మత సంఘాల ప్రతినిధులను పిలిచి వారి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. అందరి అభిప్రాయాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేస్తామని, ఆ తర్వాత ప్రభుత్వం డీజేలపై ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. డీజే శబ్దాలపై నియంత్రణ లేకపోతే ఆరోగ్యాలు దెబ్బతింటాయన్నారు.

డీజేలపై ఆంక్షలు పెడతారా..మితిమీరిన సౌండ్స్‌తో డీజేల వల్ల ఇబ్బందులు పడుతున్నామంటూ ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం డీజేలపై పలు ఆంక్షలు పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. డీజేలు పెట్టడానికి సమయాలను నిర్దేశించడంతో పాటు, సౌండ్ పర్సంటేజీపై ఆంక్షలు పెట్టడంతో పాటు.. ఏయే సందర్భాల్లో డీజే వినియోగించాలి, ఏ సందర్భాల్లో డీజేలు ఉపయోగించకూడదనే దానిపై మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఏయే ప్రదేశాల్లో డీజేను అనుమతించాలి. ఏ ప్రదేశాల్లో అనుమతించకూడదనే విషయంలోనూ ప్రభుత్వం కొన్ని గైడ్‌లైన్స్ రూపొందించనుందనే చర్చ జరుగుతోంది. పోలీసు అధికారుల నివేదిక తర్వాత ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది తెలియాల్సి ఉంది.

# మ్యూచువల్ ఫండ్ల కొత్త రూల్.. జాయింట్ ఖాతాలకు నామినీ తప్పనిసరేం కాదు!




ముంబయి: సంయుక్తంగా నిర్వహించే మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు నామినీ ఎంపికను క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఐచ్ఛికం చేసింది. ఈ పెట్టుబడి సాధనంలో మదుపు ప్రక్రియను మరింత సులభతరం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే కమొడిటీ, విదేశీ పెట్టుబడుల పర్యవేక్షణకు ఒకే ఫండ్ మేనేజర్ ఉండటానికి ఫండ్ హౌస్‌లకు అనుమతించింది. సెబీ ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూప్ మ్యూచువల్ ఫండ్ నిబంధనలను సమీక్షించి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. పై రెండు సిఫార్సులపై సెబీ విస్తృత సంప్రదింపులు జరిపింది. జాయింట్ హెూల్డర్‌లకు నామినీ నిబంధనల సడలింపు ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. ఎవరైనా ఒకరికి జరగకూడనిది జరిగిన సమయంలో నిధుల బదిలీ సహా ఇతర ప్రక్రియలు సులువవుతాయని వివరించారు. జీవించి ఉన్న సభ్యుడిని నామినీగా చేర్చడాన్ని ఈ నిబంధన అవకాశం కల్పిస్తుందన్నారు. మ్యూచువల్ ఫండ్ హెూల్డర్లు నామినీని ఎంపిక చేయడం.. లేదా అవసరం లేదని తెలియజేయడాన్ని సెబీ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. దానికి 2024 జూన్ 30ని గడువుగా విధించింది. లేదంటే గడువు తర్వాత నిధులను విత్‌డ్రా చేసుకోవడం కుదరదు. అయితే, తాజా ఉత్తర్వుల్లో జాయింట్ అకౌంట్ హెూల్డర్లకు మాత్రం మినహాయింపునివ్వడం వల్ల పై నిబంధనలను సడలించి నటయింది. మరోవైపు గోల్డ్ ఈటీఎఫ్‌లు (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్), సిల్వర్ ఈటీఎఫ్‌లు, కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ ఆధారిత ఫండ్‌లకు ప్రత్యేక మేనేజర్‌ను నియమించడం ఐచ్ఛికం అని సెబీ తెలిపింది. అలాగే, ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్స్ నిర్వహణకు సైతం విధిగా ఫండ్ మేనేజర్‌ను నియమించడం తప్పనిసరి కాదని తెలిపింది. దేశీయ, విదేశీ/కమొడిటీ ఫండ్ల కోసం ఒకే మేనేజర్ ఉండడం వల్ల నిర్వహణ వ్యయం తగ్గుతుంది.




## జీఎస్‌టీ చరిత్రలో రికార్డు వసూళ్లు.. ఒక్క నెలలో రూ.2.10 లక్షల కోట్లు!

దిల్లీ: ఏప్రిల్‌లో స్థూల జీఎస్‌టీ వసూళ్లు రికార్డు గరిష్ఠానికి చేరాయి. ఏడాది క్రితంతో పోలిస్తే 12.4% పెరిగి రూ.2.10 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దేశీయంగా లావాదేవీలు 13.4% పెరగడం ఇందుకు కలిసొచ్చిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. 2017 జులైలో జీఎస్‌టీ విధానం అమల్లోకి వచ్చాక, నెలవారీ వసూళ్లకు సంబంధించి ఇదే అత్యధిక మొత్తం కావడం గమనార్హం. 2023 ఏప్రిల్ నాటి రూ.1.87 లక్షల కోట్లే.. ఇప్పటివరకు రికార్డుగా ఉంది. ఈ ఏడాది మార్చిలో జీఎస్‌టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైన సంగతి తెలిసిందే. రిఫండ్ల తర్వాత 2024 ఏప్రిల్‌లో నికర జీఎస్‌టీ రెవెన్యూ వార్షిక ప్రాతిపదికన 17.1 శాతం పెరిగి రూ.1.92 లక్షల కోట్లుగా నమోదైంది. ఏప్రిల్‌లో వసూలైన రూ.2.10 లక్షల కోట్లలో సీజీఎస్‌టీ రూ.43,846 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ.53,538 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.99,623 కోట్లుగా (దిగుమతులపై వసూలు చేసిన రూ.37,826 కోట్లతో కలిపి) నమోదైంది. సెస్సు వసూళ్లు రూ.13,260 కోట్లుగా ఉన్నాయి. ఐజీఎస్‌టీ నుంచి సీజీఎస్‌టీ కింద రూ.50,307 కోట్లుబీ కింద రూ.41,600 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. ఈ సర్దుబాటు అనంతరం ఏప్రిల్‌లో కేంద్ర, రాష్ట్రాల మొత్తం జీఎస్‌టీ ఆదాయం వరుసగా రూ.94,153కోట్లుబీ రూ.95,138 కోట్లుగా లెక్కతేలింది.

**జీఎస్‌టీ నెలవారీ వసూళ్లలో టాప్-5**

2024 ఏప్రిల్ - రూ.2.10 లక్షల కోట్లు,2023 ఏప్రిల్ - రూ.1.87 లక్షల కోట్లు,2024 మార్చి - రూ.1.78 లక్షల కోట్లు,2024 జనవరి - రూ.1.74 లక్షల కోట్లు, 2023 అక్టోబరు - రూ.1.72 లక్షల కోట్లు.

## బీఎస్ఎన్ఎల్‌లో బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌స్టలేషన్ ఛార్జీలు ఉండవ్




బ్రాడ్‌బ్యాండ్ యూజర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు కనెక్షన్ తీసుకునేవారి నుంచి ఎలాంటి ఇన్‌స్టలేషన్ ఛార్జీ వసూలు చేయబోమని తెలిపింది. బీఎస్ఎన్ఎల్ వివిధ రకాల ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. కాపర్ కనెక్షన్లతో పాటు ఫైబర్ ద్వారా కూడా ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొత్త చందాదారులను చేర్చుకోవడమే లక్ష్యంగా ఇన్‌స్టలేషన్ ఛార్జీలను ఎత్తివేయాలని నిర్ణయించింది. కాపర్ కనెక్షన్లపై రూ.250 ఇన్‌స్టలేషన్ ఛార్జీల కింద బీఎస్ఎన్ఎల్ వసూలు చేస్తోంది. 'భారత్ ఫైబర్' కనెక్షన్లపై యూజర్లు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం నేపథ్యంలో యూజర్లు ఎలాంటి ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదు. భారత్ ఫైబర్ ప్లాన్లు నెలకు రూ.249 నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈ ప్లాన్‌లో భాగంగా యూజర్లు 10 ఎంబీపీఎస్ వేగంతో 10 జీబీ డేటా పొందుతారు. పరిమితి ముగిసిన తర్వాత వేగం ఎంబీపీఎస్‌కు తగ్గుతుంది. ప్రస్తుతం ప్రైవేటు టెలికాం కంపెనీలు సైతం ఇన్‌స్టలేషన్ ఛార్జీలను వసూలు చేయడం లేదు. అయితే, వాటిలో కచ్చితంగా దీర్ఘకాల ప్లాన్లను రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ, బీఎస్ఎన్ఎల్ మాత్రం అలాంటి షరతులేమీ విధించడం లేదు. ఫిక్స్‌డ్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్ సేవల్లో ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్‌కు తిరుగుండేది కాదు. కానీ, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో రాకతో దాని మార్కెట్ వాటా పడిపోయింది. దీంతో కస్టమర్లకు ఆకర్షించడం కోసం బీఎస్ఎన్ఎల్ వివిధ రకాల ఆఫర్లను అందిస్తోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇలా ఉంటేనే స్వేచ్ఛగా.. స్వతంత్రంగా..!



మహిళలుగా మనం అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నాం. స్వతంత్రంగా జీవిస్తున్నాం. అయితే డబ్బు, కెరీర్... ఇలాంటి వాటిలోనే కాదు.. జీవితానికి సంబంధించిన అన్ని అంశాల్లోనూ స్వతంత్రంగా జీవించగలిగితేనే మనం కోరుకునే సంతృప్తి లభిస్తుంది. ఈ క్రమంలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించడానికి దోహదపడే కొన్ని అంశాలేంటో చూద్దాం...ఆత్మవిశ్వాసంతో ముందుకు..ఏ విషయంలోనైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయం మన సొంతమవుతుందనే విషయం తెలిసిందే. అయితే కొన్ని విషయాల్లో లోపల ఏదో భయం, బెరుకు మనల్ని వెంటాడుతూ స్వేచ్ఛగా జీవించకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఉదాహరణకు.. మీకు పాటలంటే చాలా ఇష్టం.. మీ గొంతు కూడా చాలా శ్రావ్యంగా ఉంటుంది. కానీ ఎవరిముందైనా పాడమంటే మాత్రం చాలా భయం. దీనివల్ల మీకున్న అవకాశాలను కోల్పోవడమే కాదు.. మీలోని ప్రతిభను నలుగురికీ చూపే అవకాశాన్నీ చేజార్చుకుంటారు. దీనికి బదులుగా కొద్దిగా ధైర్యం తెచ్చుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోతే విజయం మీ వెంటే ఉంటుంది. అయితే దారిలో అపజయాలు ఎదురైనా సరే మనోధైర్యంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. దీనివల్ల స్వేచ్ఛగా మన జీవితంలో ఏం చేయాలనుకుంటున్నామో అవన్నీ చేసే అవకాశం మనకు లభిస్తుంది. మీరు నిజంగా ఎవరిమీదా ఆధారపడకుండా.. స్వతంత్రంగా జీవించాలంటే మీ సంపాదన మీకే ఉండాలి. అయితే సంపాదించే డబ్బును విచ్చలవిడిగా కాకుండా అవసరమున్న సందర్భాల్లో జాగ్రత్తగా ఖర్చు పెట్టడం నేర్చుకోవాలి. అంతేగానీ మా డబ్బు.. మా ఇష్టం.. దేనికైనా ఖర్చు పెట్టుకుంటామంటే.. భవిష్యత్తు అవసరాలకు డబ్బు మిగలదు. దీనివల్ల ఇతరులపై ఆధారపడే పరిస్థితులు ఎదురుకావచ్చు. ఇలా ఇతరుల మీద ఆధారపడటం వల్ల స్వతంత్రం లేకుండా పోయే సందర్భాలు కూడా ఎదురవుతాయి. అందుకే ఎవరి మీదా ఆధారపడకుండా మన భవిష్యత్తుకు తగ్గట్టుగా మనమే ప్లాన్ చేసుకొని పొదుపు చేస్తే ఆర్థికంగానూ ఎవరిమీదా ఆధారపడకుండా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవించగలుగుతాం. ఎవరితో అయినా సరే.. భయపడకుండా మనసులోని భావాలను స్వేచ్ఛగా వెల్లడించే గుణం అలవాటు చేసుకోవడం మంచిది. ఇతరులతో మాట్లాడటానికి భయపడితే మనలోని భావాలన్నీ లోపలే మిగిలిపోతాయి. అలా భావాలన్నీ గూడుకట్టుకొని మిగిలిపోయినప్పుడు జీవితంలో అసంతృప్తి మాత్రమే మిగులుతుంది. ఒక్కోసారి కెరీర్లో కొన్ని చక్కటి అవకాశాలను కూడా కోల్పోవాల్సి రావచ్చు. మీ జీవితం అలా కాకుండా ఉండాలంటే ఎంతమంది ముందైనా మీ మనసులోని మాట చెప్పడానికి వెనకడుగు వేయొద్దు. ఎదుటివారు మీకంటే వయసులోనో, హెూదాలోనో పెద్దవారని భయపడాల్సిన అవసరం లేదు. మీ అభిప్రాయాలు తప్పు కానంతవరకూ మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. అలాగే ఇతరులు మీ మీద అభాండాలు వేస్తున్నప్పుడు మిమ్మల్ని మీరు కాపాడుకోవడం కూడా మర్చిపోవద్దు. మీకు నచ్చిందే..స్వతంత్రంగా బతకడానికి మంచి నడవడిక, విద్యాబుద్ధులు కూడా చాలా అవసరం. వీటివల్ల భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలు అలవడతాయి. అలాగే ప్రపంచంలో ఏం జరుగుతోందో ఎప్పటికప్పుడు మనల్ని మనం అప్‌డేట్ చేసుకోవడమూ ముఖ్యమే. ఇవన్నీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు దోహదపడతాయి. అయితే చదువు, ఉద్యోగం విషయంలో వేరొకరి మీద ఆధారపడి నిర్ణయాలు తీసుకోవద్దు. మీ మనసు చెప్పిన రంగాన్ని ఎంచుకోవడం వల్ల ఆ వృత్తిలో మీరు ఉన్నత స్థానాలకు ఎదగగలుగుతారు. అలా కాకుండా ఎవరో చెప్పారని మీ కెరీర్‌ని ఎంచుకుంటే మీకు నచ్చని వృత్తిలో మిగిలిపోవాల్సి రావచ్చు..మీరే బెస్ట్!మీ మనసు స్వతంత్రంగా ఆలోచించాలంటే మిమ్మల్ని మీరు ఇంకొకరితో పోల్చుకోవడం మానేయాలి. ఒకరితో పోల్చుకుంటూ ఉండటం వల్ల వాళ్ల దగ్గర ఉన్నదాన్నే మనసు కోరుకుంటూ ఉంటుంది. జీవితంలో మీకు ఎందులో అసలైన ఆనందం లభిస్తుందో మీ మనసు మీకు సూచించలేకపోతుంది. అందుకే ప్రతి విషయంలోనూ మీరే బెస్ట్ అనుకోండి. ఇతరులతో పోల్చుకోవద్దు. నెగెటివ్ ఆలోచనలను మీ దరిదాపుల్లోకి కూడా రానివ్వద్దు. ఇతరులతో పోలిక వల్ల అసూయ, ద్వేషం లాంటి నెగెటివ్ ఫీలింగ్స్‌కి మీరు దగ్గరవుతారు. అందుకే మీలో ఉన్న మంచి లక్షణాలను తెలుసుకోండి. ఏదైనా సందర్భంలో ఇతరులతో పోల్చుకున్నా దాన్ని నెగెటివ్‌గా కాకుండా పాజిటివ్‌గా తీసుకొని వారిలోని మంచి గుణాలను మీరూ అలవర్చుకోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల మీ మనసు ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఉంటుంది.

## గులాబీ ఉప్పు కథ తెలుసా?!



'ఉప్పు ఎంత తగ్గిస్తే అంత మంచిది, ఆరోగ్యసమస్యలు తగ్గుతాయి...' అని వైద్యులు, పోషక నిపుణులు పదే పదే చెబుతున్న విషయం అందరికీ బాగానే అర్థమైంది. అందుకే దాన్ని తగ్గించుకుని తినడంతోపాటు ఉప్పుల్లో తక్కువ హాని కలిగించేవాటిని వెతికి మరీ కొంటున్నారు. అందులో భాగంగా ఈమధ్య మార్కెట్లో ఎక్కువగా కనిపిస్తున్నదే 'హిమాలయన్ పింక్ సాల్ట్'. అసలేమిటీ గులాబీ రంగు ఉప్పు... ఎక్కడిదీ... ఎందుకు మంచిదీ... తెలుసుకోవాలంటే..!వినడానికి వింతగా అనిపిం చవచ్చుగాక, కానీ ఈ మధ్య సూపర్ మార్కెట్లలో తెల్లని ఉప్పు ప్యాకెట్ల కన్నా గులాబీరంగులోని సాల్ట్ ప్యాక్‌లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అది పొడిఉప్పు(టేబుల్‌సాల్ట్) లేదా కల్లుఉప్పు... ఏదయినా కావొచ్చు, దానిమీద హిమాలయన్ పింక్ సాల్ట్ లేదా సైంధా నమక్(సైంధవ లవణం)అన్న లేబుల్ కనిపిస్తుంది. అంతేనా, ఒకప్పుడు ఊళ్లలోకి ఉప్పు బండ్లు వచ్చినట్లే ఈమధ్య పెద్ద పెద్ద గులాబీరంగు ఉప్పు రాళ్లనీ ట్రక్కుల్లో తెచ్చి నగరాల్లోనూ పట్టణాల్లోనూ అమ్ముతున్నారు. దాంతో ధర ఎక్కువైనా చాలామంది ఇష్టంగానో కష్టంగానో దీన్ని కొంటున్నారు. అదేమని అడిగితే... ఆరోగ్యానికి మంచిదనీ చెబుతున్నారు. పోషక నిపుణులు సైతం అందులో నిజం లేకపోలేదనీ అంటున్నారు. ఉప్పు లేని పప్పే కాదు, ఏ వంటయినా చప్పగానే ఉంటుంది(ఒక్క మిఠాయిలు తప్ప). ఎన్ని దినుసులు ఉన్నా కూరలో ఉప్పు లేకపోతే సహించదు. అలాగని ఉప్పు రుచి కోసమేనా అంటే కాదనే చెప్పాలి. శరీరం నిర్వహించే రోజువారీ విధులకు ఉప్పూ అవసరమే. అందులోని సోడియం ఎలక్ట్రోలైట్‌లా పనిచేస్తుంది. నరాల ప్రేరణకీ, కండరాల సంకోచానికీ, కణాల్లో నీరు, ఖనిజాల సమతుల్యతకీ శరీరానికి ప్రతిరోజూ 500 మి.గ్రా. సోడియం కావాలి. అందుకే ఆరోగ్యవంతులు రోజుకు 2300 మి.గ్రా. సోడియం క్లోరైడ్(ఉప్పు)ను తీసుకోవచ్చని 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' చెబుతోంది. ఇది ఒక టీస్పూను(5గ్రా.) ఉప్పుతో సమానం. ఇంతకు మించి తింటే ముప్పు తప్పదు అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. బీపీ ఉన్నవాళ్లయితే 1500మి.గ్రా.(3.75)గ్రా.కన్నా తక్కువ తింటేనే మంచిదట.అయితే సముద్ర నీటిని సూర్యరశ్మికి ఎండబెట్టి తయారుచేసే సముద్రపు ఉప్పులోనూ సోడియంతోపాటు కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం... వంటి ఖనిజాలు కొద్దిపాళ్లలో ఉంటాయి. కాబట్టి ప్రస్తుతం వాడుకలో ఉన్న తెల్లఉప్పూ ఆరోగ్యానికి మంచిదే. అయితే అందులోని మలినాలను శుద్ధి చేసే ప్రక్రియలో సోడియం మినహా మిగిలిన ఖనిజాల శాతం తగ్గిపోతుంది.అదే ప్రకృతే స్వయంగా ఏర్పరచిన హిమాలయన్ పింక్ రాక్ సాల్ట్‌లో సోడియం క్లోరైడ్‌తోపాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, సిలికాన్, బేరియం... వంటి మూలకాలూ కొద్దిపాళ్లలో ఉంటాయి. అందుకే దీన్ని సహజ ఉప్పు అనీ, సముద్ర ఉప్పుకన్నా మంచిదనీ చెబుతున్నారు. పైగా ఇందులో అయొడిన్ కూడా స్వల్పంగా ఉంటుంది. అయితే థైరాయిడ్ సమస్యల నివారణకు అది చాలదన్న కారణంతో కొన్ని కంపెనీలు టేబుల్ సాల్ట్‌లో మాదిరిగానే పింక్‌సాల్ట్‌కీ అయొడిన్‌ను చేరుస్తున్నాయి. నిజానికి సముద్ర ఉప్పు కూడా అందులోని ఖనిజాలూ మలినాలను బట్టి తెలుపు, బూడిద, లేత గులాబీరంగుల్లోనే ఉంటుంది. శుద్ధి చేయడంతో తెల్లగా మారిపోతుంది. కానీ హిమాలయన్ సాల్ట్ లేత గులాబీ రంగులో ఉంటుంది. అయితే ఈ ఉప్పురాళ్లు కూడా తెలుపు, నారింజ, బూడిద, ఎరుపు... ఇలా భిన్న రంగుల్ని కలిగి ఉంటాయి. అవన్నీ కలిపి కొట్టినప్పుడు అది లేత గులాబీ నుంచి లేత నారింజ వర్ణాలను సంతరించుకుంటుంది. సముద్ర ఉప్పుతో పోలిస్తే ఇది కాస్త తియ్యని రుచితో ఉంటుంది. పైగా ఈ ఉప్పురాళ్లతో గ్లాసులూ గిన్నెలూ కూడా చేస్తున్నారు. చికెన్, చేపలు...వంటివాటిని వీటిమీద కాలిస్తే రుచిగా ఉంటాయన్న కారణంతో కొన్నిచోట్ల ఈ ఉప్పు రాళ్లను వంటపాత్రలు లేదా గ్రిల్‌గానూ కూడా వాడుతున్నారు.

# తెలంగాణ పోరాట తొలి మహిళా ఉద్యమ స్ఫూర్తి చాకలి ఐలమ్మ



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** నాటి తెలంగాణ లో రజాకార్లు, జమీందారులు చేస్తున్న అరాచకాలు ఆగడాలు చూసి సహించలేక వెట్టి చాకిరి నిర్మూలన కోసం, భూ పోరాటాలు నిర్వహించి దొరల గడీలు బద్దలు కొట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యేక చరిత్ర కలిగిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళల ఉద్యమస్ఫూర్తి అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ కొనియాడారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పలువురు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ 1940 - 47 మధ్యకాలంలో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి నాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా, వారికి సహకరించే జమీందారు, విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి లాంటి దొరలకు తొలి భూ పోరాటాలు నిర్వహించిన వీర వనిత చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ చైతన్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ నాయక్, బానోతు నరసింహ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కె పతే మహమ్మద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్ శీలం పుల్లయ్య , అంగోత్ మోహన్ బానోతు చింటూ, బద్దల శేఖర్ చల్ల నాగేశ్వరరావు చింతల వెంకయ్య పగిడిపల్లి రాములు, అంబడిపూడి సత్యం, గుండ్ల చిరంజీవి రాయల నాగ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో ఘనంగా ఓరియన్టేషన్ ప్రోగ్రాం





**- ఆలోచింపచేసిన గరికపాటి సలహాలు సూచనలు..**
**- అజ్ఞానాన్ని పారద్రోలే ఏకైక ఆయుధం విద్య గరికపాటి ..**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరుచుకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. గురువారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు మరియు గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2 రోజులు డిజిటల్ ఉపవాసం అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విధ్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యస్.బి.ఐ.టి. లో ఉన్నత మైన విద్యా ప్రమాణాలు పాటించటంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో నిర్విరామంగా కృషి చేస్తున్నామని, ఇటీవల కళాశాల పొందిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ మరియు యు.జి.సి అటానమస్ హెూదా దీనికి నిదర్శనం అని, ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 శాతం అడ్మిషన్లు కలిగిన కళాశాల గా నిలవటం ఎంతో గర్వనీయమని ఇది మా కళాశాలపై భాధ్యతను పెంచిందని, తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చేందేందుకు తాము సాయశక్తుల కృషి చేస్తామని వెల్లడించారు. మన దేశంలో ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5 లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణా కార్యక్రమాలను, ఇంటర్న్షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వార బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్మెంట్లు ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి విశ్లేషించారు. విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విప్లవమైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ మొదలగు రంగాలలో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యాలను పెంచుకోవటంలో ధృడ సంకల్పం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల తో పాటు కళాశాలవైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె.రవీంద్రబాబు, డా" యన్.శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, డా" కె. స్ఫూర్తి, డా" చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పేద వైశ్యులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా...

**-రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత**



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కార్పొరేషన్ నుండి నిరుపేద ఆర్యవైశ్యులకు అందేలా చేస్తానని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కాల్వ సుజాత పేర్కొన్నారు. వైరాలో కాల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించిన అనంతరం మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులందరికీ అండగా ఉంటానని గత ప్రభుత్వం ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 25 లక్షల మంది ఆర్యవైశ్యుల మనోభావాలకు అనుగుణంగా నా సాయి శక్తుల కృషిచేసి వారికి అండగా ఉండి ఎలాంటి సమస్య వచ్చినా ముందుకు సాగుతానని కాల్వ సుజాత అన్నారు. అదిరిస్తే బెదిరిస్తేనో బెదిరే రకం కాదని నా మీద గత ప్రభుత్వం 15 కేసులు పెట్టిందని అయినా చెక్కుచెద రాని విశ్వాసంతో ఎదుర్కొన్నానని ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న నా బాణీ ని వినిపించటం ఖాయమని ఆమె తెలిపారు. కొంతమంది నాయకులుసభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని ఇటువంటి వాటిని లెక్కచేయకుండా ముందుకు సాగి వచ్చానని ఆమె తెలిపారు. ఆర్యవైశ్యులు అంటేనే గాంధీజీ వారసులని అటువంటి మహానుభావుడు పుట్టిన దేశంలో మనం ఉండటం అదృష్టమని ఆమె తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చటం బాధాకరమైన విషయం అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం 45 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర సాధించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు ఆర్యవైశ్యులకు దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు సూచించారు. ఈ సభలో స్థానిక శాసనసభ్యులు మాలో త్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికి అండగా ఉంటానని తెలిపారు ఆర్యవైశ్యులు అంటేనే సేవా మూర్తులని తన సంపాదనలో కొంత ఖర్చు చేసే మనస్తత్వం కలిగిన మనసున్న మనుషులు ఆర్యవైశ్యులని ఆయన పేర్కొన్నారు ఆర్యవైశ్యులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని తెలిపారు. అనంతరం 20 మంది నిరుపేద ఆర్యవైశ్యులకు శాశ్వత సభ్యత ధ్రువపత్రాలను సుజాత అందించారు. ఆర్యవైశ్యులకు సమస్య ఉన్నట్లయితే గ్రంధి ప్రవీణ్ కుమార్ ద్వారా తీసుకుని రావచ్చు అని ఆమె తెలిపారు అభినందన సభ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.





**ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కు ఘన స్వాగతం ...**

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా మొట్టమొదటిసారి వైరాకు వచ్చిన కాల్వ సుజాతకు అభిమాన సంఘం ఘనంగా స్వాగతం పలికింది. తొలుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి రామాలయం దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మిట్టపల్లి రాఘవరావు గ్రంధి ప్రవీణ్ కుమార్ రాయల నారాయణరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గజమాల తో స్వాగతం పలికిన అనంతరం భారీ ర్యాలీతో ఆర్యవైశ్య కళ్యాణమండ పానికి తీసుకొచ్చారు. అనంతరం వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు కాల్వ సుజాత అభిమాన సంఘం కార్పొరేషన్ చైర్మన్ ను శాసనసభ్యులు రామదాస్ నాయక్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ రాష్ట్ర టీపిసిసి అధికారి ప్రతినిధి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దొబ్బల సౌజన్య పెనుగొండ ఉపేందర్ రావ్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి శ్రీనివాసరావు తాటికొండ రాము బండారుపల్లి కృష్ణారావు మొరిశెట్టి జనార్ధన్ మైలవరపు శ్రీనివాసరావు కొణతం రాజారావు అనుమోలు కుమారి కంభంపాటి సత్యనారాయణ నాళ్ల అప్పారావు ఏదు నూతల రవి కొదుమూరు భాగ్యలక్ష్మి శేషు కుమారి రాయల ఉమారాణి గ్రంధి పద్మ తాటికొండ వాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు..





**- విద్యుత్ శాఖ జేపవో గా ఎన్పీడీసీఎల్ సీఐటీయూ .కార్యదర్శి ఎం ప్రసాద్ పదోన్నతి...**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్): ఖమ్మం :** విద్యుత్ శాఖలో వివిధ తరగతి ఉద్యోగులకు సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి గత అనేక సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు ఇవ్వడం జరుగుతున్నది . ఈ క్రమంలో ఇ. సురేంద్ర ప్రమోషన్లు అందజేశారు . జిల్లాలో జూనియర్ లైన్మెన్ , నుండి అసిస్టెంట్ లైన్మెన్ , లైన్మెన్లు , లైన్ ఇన్స్పెక్టర్ , సీనియర్ల ఇన్స్పెక్టర్ , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు , అకౌంట్స్ ఆఫీసర్స్ , డివిజనల్ ఇంజనీర్ తది తర ఆఫీసర్ పోస్టులు పదోన్నతులు ఇవ్వడం ఇవ్వడం జరిగింది . ప్రసాద్ ను అభినందించి జాయిన్ చేయించిన వారిలో గౌరవ లిఎస్ సి ఓ .జి .శ్రీధర్, ఏ ఓ సీతారాం గోపాల్ , ఆర్. సత్యనారాయణ , శేషు , మాధురి , యూనియన్ నాయకులు ముకుంద రెడ్డి , కే. నాగేశ్వరరావు , పుష్ప రాణి , గోపి రెడ్డి , పలువురు అకౌంట్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు స్టాపు ఓ %డ% ఎం వీరిని అభినందించి నారు . అర్హత ఉన్న అందరికీ ప్రమోషన్లు ఇచ్చిన ప్రభుత్వానికి గౌరవ అధికారులకు యూనియన్ కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు .

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్దిని నరసింహారావు తండ్రి మద్దిని అనంతరామయ్య మరియు పండితాపురం గ్రామానికి చెందిన జలగం అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం వారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ నాయక్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కె పతే మహమ్మద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్ శీలం పుల్లయ్య , అంగోత్ మోహన్ బానోతు చింటూ, చింతల వెంకయ్య పగిడిపల్లి రాములు, అంబడిపూడి సత్యం, గుండ్ల చిరంజీవి రాయల నాగ శంకర్, పుచ్చకాయల అప్పారావు శీలం పుల్లయ్య,బద్దల శేఖర్,మేకల మహేష్ బాబు, చల్ల నాగేశ్వరరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి సత్యం, బండి లక్ష్మీ నర్సు, చల్ల వీరన్న,బుడిగి శివ, బానోత్ చింటూ, బొమ్మగాని నాగేంద్రబాబు బొమ్మ గాని సైదులు, మామిళ్ల నాగరాజు, బుర్ర రాజాలు ఆం గోత్ మోహన్, బాదావత్ నాగరాజు గుండ్ల చిరంజీవి,. వల్ల%శీ% కొండ రాములు చింతల వెంకయ్య, బండి ఉపేందర్ చల్లా బ్రహ్మ%శీ%,రాయల నాగ శంకర్, బొమ్మగాని నాగేంద్రబాబు చల్ల మల్లయ్య చల్ల నాగరాజు, గడి కొప్పుల వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తి

**–మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిధాయకమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు నివాళ్లు అర్పిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని తెలిపారు. ఆమె జయంతి సందర్భంగా ఆమె సేవలను నామ స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిందని పేర్కొన్నారు. హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాటం, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర రైతాంగ పోరాటంలో కీలకమై, బహుజనులకు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో భూమి కోసం సాగిన పోరాటం తెలంగాణలో ప్రజలకు స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం నేటి సమాజానికి ఎంతో ప్రభావవంతమై ఉందని, నేటి తరానికి ఆమె ఆత్మగౌరవ పోరాటం ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఆమె జీవితం, సేవలు నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచాయని స్పష్టం చేశారు.

## 151వ సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం పినపాక గ్రామంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. 1873 సెప్టెంబర్ 24న అణగారిన వర్గాలకు శూద్రులకు ద ళితులకు మహిళలకు విద్యాసాంఘిక హక్కులు రాజకీయ చైతన్యం కలిగించడం కోసమే సత్యశోధకు సమాజ్ స్థాపించడం జరిగింది. సెప్టెంబర్ 24 నుండి 30 వరకు సత్యశోధ క్ సమాజ్ వారోత్సవాలు భాగంగా పినపాక గ్రామంలో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా మోదిన్సా పెదరాయుడు ఆనందరావు ఏసోబు కిష్టారావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు వల్ల గాయపడిన గిరిజన మహిళలను పరామర్శించిన గొల్లపూడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ :** ఈనెల 24వ తేదీన పిడుగుపాటు కారణంగా ప్రమాదం పొందిన జగ్గారం గ్రామం బూరుగు గుంపు కు చెందిన మహిళలను దమ్మపేట మండలం కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి సందర్శించి పరామర్శించారు. ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను స్వయంగా పరామర్శిస్తూ తమ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన ధైర్యం చెప్పారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు



**జఫర్ గడ్,సెప్టెంబర్26, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జఫర్గడ్ లో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) జన్మదినాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు పోల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా పాల్గొన్న మొదటి మహిళగా మరియు దేశముకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వ్యక్తిగా తెలియ జేయడం జరిగింది. అంతేగాక ఉద్యమ స్ఫూర్తి ని మిగతా వాళ్ళందరికీ అందించిన ధైర్యశాలిగా గుర్తించడం జరిగింది. ఇలాంటి ఉద్యమాల పోరాటాల గడ్డగా తెలంగాణ గుర్తించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తిరుపతి, విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లలో మహిళలదే అగ్రస్థానం...

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకం కానున్న మహిళ ఓటర్లు**
**మహిళలు 17098 మంది, పురుషులు 16533 మంది**

**కరీంనగర్/చిగురుమామిడి/ సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో మహిళాదే అగ్రస్థానం.చిగురుమామిడి మండలంలో ఉన్న 17 గ్రామాల్లో పురుషుల కంటే మహిళలు అత్యధికంగా ఉన్నారు.అధికార యంత్రాంగం వెల్లడించిన జాబితా ప్రకారం పురుషులు 16,533 మంది.మహిళలు 17,098 మంది ఉన్నారు.గ్రామాల వారిగా ఓటర్ల వివరాలు బొమ్మనపల్లి పురుషులు 1620, మహిళలు 1714. చిగురుమామిడి పురుషులు 1693,మహిళలు 1894 . గాగిరెడ్డిపల్లి పురుషులు 689, మహిళలు 646. గునుకులపల్లి పురుషులు 280, మహిళలు 281.ఇందుర్తి పురుషులు 1585, మహిళలు 1589. కొండాపూర్ పురుషులు 974, మహిళలు 980. లంబాడిపల్లి పురుషులు 495,మహిళలు 518. ముదిమాణిక్యం పురుషులు 788, మహిళలు 855. చిన్నముల్కనూర్ పురుషులు 1005, మహిళలు 1080. నవాబ్ పేట పురుషులు 1414, మహిళలు 1412. ఒగులాపూర్ పురుషులు 520, మహిళలు 542. పీచుపల్లి పురుషులు 258, మహిళలు269. రామంచ పురుషులు 820, మహిళలు 833. రేకొండ పురుషులు 1930, మహిళలు 2015. సీతారాంపూర్ పురుషులు 489, మహిళలు 515. సుందరగిరి పురుషులు 1364, మహిళలు 1341.ఉల్లంపల్లి పురుషులు 609, మహిళలు 605.మొత్తం ఓట్లు 33, 632.ఈనెల 28న గ్రామపంచాయతీలో తుది జాబితాను ప్రదర్శించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

## రేషన్ షాప్ కేటాయింపులో నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులు

**-వార్డులో ఉన్న నిరుద్యోగ వ్యక్తులకే రేషన్ షాపులు కేటాయించాలి**
**-కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రములో పేర్కొన్న విలీన గ్రామ కౌన్సిలర్లు**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలో రేషన్ షాపుల నియామకానికి గత నెల 29 తేదీ నాడు నిబంధనలతో కూడిన నోటిఫికేషన్ ప్రభుత్వ అధికారులు జారీ చేశారు. ప్రభుత్వ అధికారులు సిరిసిల్ల పట్టణంలోని స్థానిక వార్డులో నివాసము కుంటున్న నిరుద్యోగ యువకులకు రేషన్ షాపులు కేటాయించకుండా ఇతర వార్డులోని స్థానికేతరులకు కేటాయించారని విలీన గ్రామ కౌన్సిలర్లు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్లలోని విలీన గ్రామాలైన రగుడు, చంద్రంపేట, చిన్న బోనాల, ముష్టి పెల్లి, పెద్దూరు, సర్దాపూర్ రేషన్ షాపుల కొరకు ఆయా వార్డులలో నిరుద్యోగులైన యువకులు రాత పరీక్ష రాసి పాసై ఇంటర్వ్యూలో పాల్గొని సెలెక్ట్ అయిన వ్యక్తులకు ఇవ్వకుండా స్థానికేతరులకు కేటాయించారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో నిబంధనలను తుంగలో తొక్కుతూ అధికార పార్టీకి చెందిన కార్యకర్తలకు రేషన్ షాపులు కేటాయించారని సిరిసిల్ల విలీన గ్రామాల కౌన్సిలర్లు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిరుద్యోగ యువకులకు రేషన్ షాపులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల విలీన గ్రామాల కౌన్సిలర్లు పోచవేని ఎల్లయ్య, పాతూరి రాజిరెడ్డి, బుర్ర మల్లికార్జున్ గౌడ్, ఒగ్గు రాజేష్, మరియు ఎర్రబెల్లి రమణారావు, నర్మెట ప్రభుదాస్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## సఫాయిమిత్ర కార్డుల పంపిణీ



**కరీంనగర్/చిగురుమామిడి/ సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్):** కార్మికుల సంక్షేమం ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సఫాయిమిత్ర కార్డులను మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారులు గురు వారం రోజు పంపిణీ చేశారు. సుందరగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసిల్దార్ ఏం రమేష్,బొమ్మనపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ గిరిజ శ్రీ పారిశు ధ్య కార్మికులకు సఫాయిమిత్ర కార్డులను పంపిణీ చేశారు.కార్మికులకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.హెల్త్ మానిటరింగ్ బుక్స్, సేఫ్టీ కిడ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి ఏఎన్ఎం ధనలక్ష్మి, స్వరూప, కార్యదర్శి రమణారెడ్డి, వైద్య సిబ్బంది ఆశ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నేడు మా రెడ్డి రజిత వెంకట్‌రామ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:నేడు ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మారెడ్డి ర జిత వెంకట్ రాంరెడ్డి స్థానిక ముత్యపు రా ఘువులు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎల్లారెడ్డి నియోజకవ ర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జహీరా బాద్ ఎంపీ సురేష్ షెట్కార్ హాజరవుతున్న ట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనాయకులు కా ర్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు

## చిన్నబోనాల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 129వ చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న పదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్**
**-వార్డులో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని10వ వార్డు చిన్నబోనాలలో బహుజన బిడ్డ చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జన్మదిన వేడుకలను చిన్నబోనాల రజక సంఘం అధ్వర్యంలో స్థానిక బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతు చాకలి ఐలమ్మ భూస్వామ్య వెట్టిచాకిరి విధానాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ ప్రతి మహిళ చాకలి ఐలమ్మ ఆలోచన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. అనంతరం రజక సంఘం నాయకులు పదవ వార్డు చిన్న బోనాలలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని స్టానిక కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ ను కోరగా దినికి కౌన్సిలర్ సానుకూలంగా స్పందించి విగ్రహా ఏర్పాటు కు కృషీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, బండి శ్రీనివాస్, బండి రాజు, పున్నం చంద్రయ్య, పున్నం ఎల్లయ్య, పున్నం మల్లేశం, పున్నం నాగరాజు, పున్నం దేవయ్య, పున్నం శంకరయ్య, పున్నం బాబు, పున్నం పర్శరాములు, పున్నం సాయి,రజక సంఘం సభ్యులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి బస్ స్టేషన్‌లో సమయ సూచిక బోర్డు ఏర్పాటు చేసిన ఆర్టీసీ అధికారులు

**-వివిద ప్రాంతాలకు వెళ్ళే బస్ ల సమయ సూచిక**
**-బోర్డుని ని ఏర్పాటు చేసిన ఆర్టీసీ అధికారులు**



**చొప్పదండి/ కరీంనగర్ ,సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్):** చొప్పదండి పట్టణం లో గల బస్ స్టేషన్ లో వివిద ప్రాంతాలకి వెళ్ళే బస్ ల సమయ సూచిక బోర్డు ని ఏర్పాటు చేసినారు . నెల రోజుల క్రితం వరకు చొప్పదండి ప్రయాణ ప్రాంగణం లో వివిద ప్రాంతాలకి వెళ్ళే ప్రయాణికులకు ఏ బస్ ఎప్పుడు బయలు దేరుతుందో తెల్సుకునే విధముగా ప్రయాణ ప్రాంగణం లో ఎటువంటి బోర్డు గాని సూచిక గాని లేకుండేది. సమయ సూచిక గానీ బోర్డు గాని లేకపోవటం తో ఏ బస్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళుతుందో ప్రయాణికులకి తెలిసేది కాదు. దీనితో ప్రయాణికులు తరచూ బస్ స్టేషన్ లో వున్న వారిని ఫలానా బస్ ఎప్పుడు వస్తుంది అని అడిగే వారు . అయితే నెల రోజుల క్రితం చొప్పదండి కి చెందిన సిరిపురం శ్రీనివాస్ అనే వ్యక్తి బస్ స్టేషన్ లో వివిద ప్రాంతాలకి వెళ్ళే బస్ ల సమయ సూచిక బోర్డుని ఏర్పాటు చేయాలని కరీంనగర్ డిపో మేనేజర్ కి వినతి పత్రం యిచ్చినాడు . అలాగే అక్షరం దినపత్రికలో కూడా ఈయొక్క వినతి పత్రం ఇచ్చిన విషయాన్ని పత్రికలో ఇచ్చినారు. ఈ యొక్క వినతి పత్రానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు చొప్పదండి లోని ప్రయాణ ప్రాంగణం లో గోడపై వివిద ప్రాంతాలకు వెళ్ళే బస్ లు బయలు దేరే సమయాన్ని తెలిపే ఒక ఫ్లెక్సీ ని గోడ కి అతికించారు . దీనితో చొప్పదండి ప్రయాణ ప్రాంగణం కి వచ్చి వివిద ప్రాంతాలకి వెళ్ళే ప్రయాణికులకు ఈయొక్క బస్ ల టైమ్ టేబుల్ సూచిక ఎంతగానో ఉపయోగపడుతుదనని ప్రయాణికులు అంటున్నారు .

# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సహచట్టంపై అవగాహన కార్యక్రమం




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:**ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళా శాలలో గురువారం2005 సహచట్టంపై వి ద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏ ర్పాటుచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగాసమాచార హక్కు చట్ట పరిరక్షణ క మిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ ద్వి తీయ శ్రేణి న్యాయమూర్తి యంఏ సలీం ప్రొ ఫెషనల్ ఎస్ ఐ నవీన్ చంద్ర హాజరయ్యా రు ఈ సందర్భంగావారుమాట్లాడుతు వి ద్యార్థులకు విద్యాహక్కుచట్టం బాల కార్మిక హక్కుచట్టంతో పాటు ఇతర చట్టాల గురిం చివివరించారుఅనంతరంసమాచారహక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి లేగ్గేల రాజు మాట్లా డుతూ విద్యార్థులకు సమాచార హక్కు చ ట్టం 2005 దరఖాస్తు విధానంపై అఫీలు వి ధానంతో పాటు వివిధ చట్టాలపై అవగాహ న కల్పించారు. ప్రొబేషనల్ ఎస్సై నవీన్ చంద్ర వివిధ కేసుల పై విద్యార్థులకు అవ గాహన కల్పించారు విద్యార్థులుఎవరు కూ డా తప్పులు చేయవద్దని శ్రద్ధతో చదివి ఉ న్నత శిఖరాలకు ఎదిగి తల్లి తండ్రులకు క ళాశాలకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయు లకు మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎఎస్ ఐ ముజీబసిద్ధికి ఆర్టీఐ డివిజన్ అద్యక్షుడు దండుగుల లిం గమయ్య కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్ రా వు వైస్ ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ అధ్యాపక బృందం సహచట్ట పరిరక్షణ కమిటీ ఎల్లారె డ్డి డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన,తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



**కరీంనగర్ /చిగురుమామిడి/ సెప్టెంబర్26(అక్షరం న్యూస్):** నల్గొండ జిల్లాలో ఇటీవల సస్పెన్షన్ చేయబడిన ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిగురుమామిడి ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల ఎంపిడిఓ ఖాజామైనుద్దీన్, మరియు అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శిలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ సస్పెన్షన్ గురి చేయడం సరైంది కాదని తప్పు పట్టారు.ప్రభుత్వ ఉద్యోగులను ఒత్తిడిలో గురిచేయడం సరైనది కాదని,స్వేచ్ఛ వాతావరణంలో విధులు నిర్వర్తించే అవకాశాన్ని కల్పించాలే తప్ప ఈ విధంగా సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగించిన కార్యదర్శిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 26 :** ఆర్థిక పరమైన విషయాలకి మండల ప్రజా పరిషత్ అధికారి గ్రాస్ కట్టర్ లు కొనుగోలు చేయలేదని , కార్యదర్శులకు మెమోలు, ఒక పంచాయతీ కార్యదర్శిని విధులనుండి తొలగించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ చర్య ను నిరసిస్తూ పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీల ఐక్య పిలుపు మేరకు గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శిలు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం జరిగింది అనంతరం భోజన విరామ సమయంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సస్పెండ్, మెమోలు అందుకొని విధుల నుండి తొలగించిన కార్యదర్శుని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కార్యదర్శులకు మద్దతుగా మండల పంచాయతీ కార్యదర్శులు సంఘీబావం తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609